BOOK OF NAMAAZ
(Telugu)

నమాజ్ పుస్తకం

ముందుమాట

నమాజ్ విశ్వాసి జీవితంలో ప్రత్యేకంగా కానవచ్చే మొట్టమొదటి అంశం. నమాజ్ విశ్వాసి జీవితంతో విడదీయరాని చిట్టచివరి బంధం కూడా. నమాజ్ జీవుడి సంబంధాన్ని దేవుడితో పటిష్ఠపరిచే రాచమార్గం. నమాజ్ చీకటి అలుముకున్న బ్రతుకులో వెలుగును నింపుతుంది. సంఘర్షణామయ జీవన ఘడియల్లో ప్రశాంతతను వెదజల్లుతుంది. నిరాశాజనక వాతావరణంలో సంతుష్టిని విలసిల్లజేస్తుంది. ఒక్క మాటలో నమాజ్ విశ్వాసి జీవితానికి ఊపిరి!

నమాజ్‌ను నేర్పే పుస్తకాలు తెలుగు భాషలో అనేకం ఉన్నాయి. కాని నమాజ్‌తో ముడివడి ఉన్న అనేక అంశాలను సయితం విశదపరిచే అనేక విషయాలు, ముస్లిముల జీవితంలో అనుదినం అనుసరణీయమయిన అంశాలు- అన్నీ ఒకే చోట చేర్చి కూర్చిన పుస్తకం లేదని, అలాంటిది ఒకటి సంకలనం చెయ్యాలని వచ్చిన సూచనల మేరకే ఈ పుస్తకం తయారు చేశాము.

నమాజ్‌లో ఖుర్‌ఆన్ భాగాన్ని కొంతయినా చదవడం తప్పనిసరి. దీనిగ్గాను ముస్లిములు ఖుర్‌ఆన్‌ని కంఠస్థం చేసుకోవడం అవసరం. దానికి అరబీ భాష, అరబీ లిపిలో ఉన్న ఖుర్‌ఆన్‌ని చదవవలసి ఉంటుంది. ఖుర్‌ఆన్ పారాయణం (తిలావత్) నేర్పే పుస్తకాలు, ఉపాధ్యాయులు మననాట చాలా తక్కువగానే ఉన్నారన్నది వాస్తవం. అందువల్ల నమాజ్‌లో చదివేందుకు వీలుగా కొన్ని సూరాలనయినా ముస్లిములు కంఠస్థం చేసుకొనేందుకు వీలుగా పది సూరాలు అరబీ లిపితో పాటు తెలుగు లిపిలోను అర్థంతో సహా పుస్తకం చివరలో చేర్చాము.

అరబీ లిపిలోని ధ్వనులకు సరిపడే అక్షరాలు తెలుగు లిపిలో లేవు. అందువల్ల దగ్గరి ధ్వన్యనుకరణను వ్రాశాము. పాఠకులు అరబీ పారాయణం తెలిసిన వారి ద్వారా తమ ఉచ్చారణను సరిచేసుకోవాలని మనవి చేసుకుంటున్నాము.

ఈ చిరు పుస్తకం రూపకల్పనలో అనేక జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. అయినా ఏదయినా పొరపాటు దొర్లి ఉంటే దానికి అల్లాహ్‌ను క్షమాప

ఇకై వేడుకుంటున్నాము. పాఠకులు ఇందులోని తప్పుల్ని సూచించినట్లయితే మలి ముద్రణలో దాన్ని తీర్చిదిద్దగలము.

ఈ పుస్తకం దాని ఉద్దేశాన్ని సరిగ్గా నెరవేర్చగలదని, దానివల్ల సామాన్య ముస్లిములకు సహాయం ఒనగూడగలదని ఆశిస్తున్నాము.

దివ్యఖుర్ఆన్ అరబీభాషలో అవతరించింది. అరబీ భాషలోనే దాన్ని పఠించాలి. నమాజ్‌లోనూ మూలగ్రంథంలోని సూరాలను ఆ అవతరణ బాషలోనే చదవవలసి ఉంటుంది. అరబీభాషలోని అనేక ఉచ్చారణలు అరబ్బేతర భాషలనేకంలో లేవు. ఆ కారణంగా అరబీ సూరాల మూలపాఠాన్ని ఇతర భాషల్లో లిప్యంతరీకరణ (Transliteration) చేయడం దుస్సాధ్యం. ఖుర్ఆన్ పఠనం యెరిగిన 'ఆలిమ్'లు లేక 'హాఫిజ్'ల ద్వారానే సరయిన ఉచ్చారణ నేర్చుకోవడం సాధ్యమవుతుంది. పాఠకులు సూరాల పఠనం అలాంటి విజ్ఞుల వద్ద నేర్చుకోగలరు. వీలయినంత త్వరగా ఖుర్ఆన్ పఠనం నేర్చుకుని పూర్తిచేసే ప్రయత్నం చేయగలరని కోరుతున్నాము.

- ప్రకాశకులు

గమనిక

ఏ అక్షరాలపైన అయితే ఈ గుర్తు (ం) ఉంటుందో వాటిని ఈ విధంగా ఉచ్చరించాలి.

1) జ్వాద్ 2) జ్వా 3) జా 4) జాల్

1) Zaaleene జాల్లీన్ 4) Auzoo Birabbi అఊజుబిరబ్బి

ఈ క్రింది అక్షరాల ఉచ్చారణ విషయంలో అరబీ లేదా ఉర్దూ తెలిసిన వ్యక్తులను సంప్రతించగలరు.

1) ఖాఫ్ 2) ఫా 3) గైన్ 4) ఖా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

1. ఈమాన్ మరియు ఇస్లామ్

కొన్ని విషయాలను విశ్వసించడం, అల్లాహ్ ఆజ్ఞల్ని పాలించడం ముస్లిమయిన ప్రతి వ్యక్తికీ తప్పనిసరి విధి. ఈ విశ్వాసాలు, ఈ ఆజ్ఞాపాలననే **ఈమాన్** అని, **ఇస్లామ్** అని అంటారు.

ఇస్లామ్‌కు సంబంధించిన అయిదు ముఖ్యాంశాలు:

1. అల్లాహ్ తప్ప మరెవరూ ఆరాధ్యులు(ఆరాధనలకు అర్హులు)కారని, ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అల్లాహ్ దాసుడు, ఆయన ప్రవక్త అని విశ్వసించడం.
2. రేయింబవళ్ళల్లో అయిదు పూటల నమాజ్ చెయ్యడం.
3. రమజాన్ నెలలో రోజా వ్రతాన్ని పాటించడం.
4. జకాత్‌ని చెల్లించడం.
5. శక్తి స్తోమతలు ఉన్నవారు హజ్‌కై కాబా (మక్కా) యాత్ర చెయ్యడం.

ఈమాన్ (విశ్వాసం)

اٰمَنْتُ بِاللّٰهِ وَمَلٰٓئِكَتِهٖ وَكُتُبِهٖ وَرُسُلِهٖ وَالْيَوْمِ الْاٰخِرِ وَالْقَدْرِ
خَيْرِهٖ وَشَرِّهٖ مِنَ اللّٰهِ تَعَالٰى وَالْبَعْثِ بَعْدَ الْمَوْتِ ۝

ఆమన్తు బిల్లాహి వ మలాయికతిహి వ కుతుబిహి వ రుసులిహి వల్ యౌమిల్ ఆఖిరి వల్ ఖద్రి ఖైరిహి వ షర్రిహి మినల్లాహి తఆలా వల్‌బఅసి బ'దల్ మౌత్.

నేను విశ్వసించాను- అల్లాహ్‌ను, ఆయన దూతల్ని, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తల్ని, పరలోక తీర్పు దినాన్ని, మంచిదయినా చెడు అయినా జరిగేది అల్లాహ్ తరఫునే అని, మరణించిన పిదప తీర్పు దినాన తిరిగి లేపబడే విషయాన్ని.

ఈమాన్ అయిదు కలిమాలతో పూర్తవుతుంది.

మొదటి కలిమా لَآ اِلٰـهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్ రసూలుల్లాహి

అల్లాహ్ తప్ప మరెవరూ ఆరాధనకు తగిన వారు లేరు, ముహమ్మద్ (సఅసం) ఆయన ప్రవక్త.

రెండవ కలిమా اَشْهَدُ اَنْ لَّآ اِلٰـهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ
وَاَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

అష్హదు అఁల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లాషరీక లహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు.

అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యుడూ లేడని, ఆయన ఒక్కడే అని, ఆయనకు ఎవరూ సహవర్తనుడు కాడని నేను సాక్ష్యమిస్తున్నాను. ఇంకా ముహమ్మద్ (సఅసం) ఆయన దాసుడు, ఆయన సందేశహరుడు అని కూడా నేను సాక్ష్యమిస్తున్నాను.

మూడవ కలిమా

سُبْحَانَ اللّٰهِ وَالْحَمْدُ لِلّٰهِ وَلَآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَاللّٰهُ اَكْبَرُ
وَلَا حَوْلَ وَلَا قُوَّةَ اِلَّا بِاللّٰهِ الْعَلِيِّ الْعَظِيْمِ

సుబ్‌హానల్లాహి వల్ హమ్దులిల్లాహి వలా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్. వలా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహిల్ అలియ్యిల్ అజీమ్.

అల్లాహ్ పరిశుద్ధుడు, సకల స్తోత్రాలు అల్లాహ్ కొరకే. అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యుడు లేడు. ఆయన గొప్పవాడు. అల్లాహ్ ద్వారా లభించేది తప్ప మరే అధికారంగాని మరే శక్తిగాని ఏదీ లేదు. ఆయన మహోన్నతుడు. మహోజ్వలుడు.

నాల్గవ కలిమా

لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ لَهُ الْمُلْكُ وَلَهُ
الْحَمْدُ يُحْيِيْ وَيُمِيْتُ بِيَدِهِ الْخَيْرُ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ

లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు లహుల్ ముల్కు వ లహుల్ హమ్దు యుహ్‌యీ వ యుమీతు బి యదిహిల్ ఖైర్ వహువ అలా కుల్లి షయ్యిన్ ఖదీర్.

అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యుడు లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు ఎవరూ సహవర్తుడు కాడు. (విశ్వ) రాచరికం ఆయనకే చెల్లు. ఆయనకే స్తోత్రం. ఆయనే బ్రతికిస్తాడు; ఆయనే మృత్యువునిస్తాడు. మంచిది ఆయనకే హస్తగతమయి ఉంది. అన్నిటా శక్తిమంతుడు ఆయనే.

అయిదవ కలిమా

اَللّٰهُمَّ اِنِّيْٓ اَعُوْذُ بِكَ مِنْ اَنْ اُشْرِكَ بِكَ شَيْئًا وَّاَنَا اَعْلَمُ
بِهٖ وَاَسْتَغْفِرُكَ لِمَا لَا اَعْلَمُ بِهٖ اِنَّكَ اَنْتَ عَلَّامُ الْغُيُوْبِ
تُبْتُ عَنْهُ وَتَبَرَّاْتُ عَنْ كُلِّ دِيْنٍ سِوٰى دِيْنِ الْاِسْلَامِ
وَاَسْلَمْتُ وَاَقُوْلُ لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

అల్లాహుమ్మ ఇన్నీ అఉజుబిక మిన్ అన్ ఉష్రిక బిక షయ్యంవ్వ అన ఆలము బిహి, వఅస్తగ్ఫిరుక లిమాలా ఆలము బిహి, ఇన్నక అన్త అల్లాముల్ గేయూబ్. తుబ్తు అన్హు వ తబర్రఅతు అన్ కుల్లి దీనిన్ సివా దీనిల్ ఇస్లామి వ అస్లమ్తు వ అఖూలు లాఇలాహ ఇల్లల్లాహు ముహమ్మదుర్ రసూలుల్లాహి.

అల్లాహ్! నిశ్చయంగా నేను నీ శరణు వేడుకుంటున్నాను - తెలిసీ నీతో పాటు మరెవరినయినా నీ సహవర్తులుగా భావించడం పట్ల! నాకు తెలియకుండా జరిగిన అపరాధాలకు నీ మన్నింపునకై అర్థిస్తున్నాను. నిస్సందేహంగా నీవు సకల అగోచర విషయాలూ తెలిసినవాడవు; నేను వాటి (అపరాధాల) పట్ల పశ్చాత్తాపాన్ని వ్యక్తపరుస్తున్నాను. నేను ఇస్లాం తప్ప ఇతర విధానాలన్నింటినుండి దూరమయ్యానని ఆ విషయంలో నా సంబంధరాహిత్యాన్ని చాటుతున్నాను. నేను ఇస్లామ్‌ను స్వీకరించాను, దాన్ని విశ్వసించాను. తదనుగుణంగా ప్రకటిస్తున్నాను: అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యుడూ లేడు ముహమ్మద్ (సఅసం) అల్లాహ్ సందేశహరుడు.

2. పరిశుభ్రత - పరిశుద్ధత

నమాజ్ చెయ్యడానికి శరీరం, ధరించిన దుస్తులు, నమాజ్ చేసే స్థలం పరిశుద్ధంగా ఉండాలి. దేహ పరిశుద్ధత. (అ) శరీర అవయవాలన్నింటి ప్రక్షాళన చెయ్యడం (గుసుల్-స్నానం) వల్లనూ. (ఆ) నమాజ్‌కు పూర్వం బయటికి

కనిపించే అవయవాలని పరిశుభ్రపరచటం (వుజూ) వల్లనూ సాధ్యమవుతుంది. గుసుల్ చేసేటప్పుడు ముందు మర్మాంగాలను పరిశుభ్రపరచుకుని తరువాత తల నుండి పాదాల వరకు సకల అంగాలను పరిశుభ్రపరచుకోవాలి.

1. గుసుల్(స్నానం) : ఇది తప్పనిసరి విధి అవుతుంది: (అ) సంభోగం తరువాత. (ఆ) స్ఖలనం జరిగినప్పుడు లేక వీర్యం అంగం నుండి వెలికి వచ్చినప్పుడు. (ఇ) రుతుస్రావం ముగిసిన తరువాత మరియు పురుడు పోసుకున్న తరువాత.

విధి అయిన గుసుల్‌ను చెయ్యడంలో అనుసరించవలసిన ఉత్తమ పద్ధతి ఇది: షరీఅత్ ఆదేశానుసారం దేహాన్ని పరిశుద్ధం చేసుకునే సంకల్పం (నియ్యత్) చేసుకోవాలి. తరువాత కుడి చేత్తో నీరు తీసుకుని రెండు చేతులూ మూడు సార్లు ముంజేతుల వరకు కడుక్కోవాలి. తరువాత మర్మాంగాలను కడుక్కోవాలి. ఇంకా దేహంపై మరెక్కడయినా మలినం అంటి ఉంటే దాన్ని పరిశుభ్రపరుచుకోవాలి. ఆ తరువాత రెండు చేతులు పరిశుభ్రం చేసుకుని వుజూ చెయ్యాలి. తరువాత తల వెంట్రుకలు, మర్మాంగాల సమేతంగా తల నుండి పాదాల వరకు శరీరం అంతా పరిశుభ్రం చేసుకుని కనీసం మూడు సార్లు పారేలా నీరు పోసుకోవాలి.

2. వుజూ : వుజూ అంటే సాధారణంగా అచ్ఛాదన లేకుండా ఉండే శరీర భాగాలను పరిశుభ్రపరచుకోవడం అన్నమాట. వుజూలోని ముఖ్యాంశాలు: 1. వుజూ నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం. 2. నీరు పరిశుద్ధమయినదయి ఉండటం. 3. బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం పఠించడం. 4. రెండు చేతుల్ని ముంజేతుల వరకు మూడుసార్లు కడుక్కోవడం. 5. పల్లను మిస్వాక్ (పలుదోము పుల్ల)తో గాని వ్రేలుతోగాని తోమడం. 6. ముక్కులో నీరు ఎక్కించి మూడుసార్లు పరిశుభ్రపరచడం. 7. ముంగురులు మొదలుకుని

నుదుటితో సహా గడ్డం వరకు ఇంకా కుడి చెవి నుండి ఎడమ చెవి వరకు మొత్తం ముఖాన్ని మూడుసార్లు కడుక్కోవడం. 8. ముందు కుడి చెయ్యి తరువాత ఎడమ చెయ్యి మోచేతుల వరకు మూడు సార్లు కడుక్కోవడం. 9. రెండు అరచేతుల్ని నీటితో తడిపి తలపై 'మసహ్' చెయ్యడం (స్పర్శిం చడం). అలాగే చూపుడు వ్రేళ్ళతో చెవుల లోపలి భాగాలను, బొటన వ్రేళ్ళతో వెలుపలి భాగాలను 'మసహ్' (తడమడం) చెయ్యాలి. ఇంకా చేతి వ్రేళ్ళ వెనకటి భాగంతో మెడను'మసహ్' చెయ్యాలి. 10. ముందు కుడి పాదం తరువాత ఎడమ పాదం చీలమండలాల వరకు మూడు పర్యాయాలు శుభ్రం చెయ్యడం. నమాజ్ చెయ్యడానికి, దివ్యఖుర్ఆన్‌ను ముట్టుకోవడం, చదవడం కొరకు, కాబా ప్రదక్షిణం కోసం, కాబాలో ప్రవేశించేందుకు వుజూ చెయ్యడం అవసరం.

వుజూను భంగపరిచే విషయాలు : ఈ విషయాల వల్ల వుజూ భంగమవుతుంది: 1. మలమూత్ర విసర్జన. 2. మలమూత్ర స్థానాల నుండి ఏ పదార్థమయినా బయల్పడటం. 3. మలస్థానం నుండి వాయు (అపానవాయు) విసర్జన. 4. శరీరంలోని ఏ భాగం నుండయినా రక్తం, చీము కారి ప్రవహించడం. 5. నోటినిండా వాంతి చేసుకోవడం. 6. పడుకుని లేక దేని ఆధారంగానయినా వ్రాలి నిద్ర పోవడం. 7. స్పృహ కోల్పోవడం. 8. మతి చలించడం. 9. ప్రాజ్ఞతగల మనిషి నమాజ్‌లో బిగ్గరగా నవ్వడం. 10. ఉమ్మిలో రక్తం అధికంగా రావటం.

3. తయమ్ముమ్ : ఇది నీరు లభ్యంకాని సందర్భాలలో గుసుల్‌కు బదులు, వుజూకు బదులుగా అనుసరించే విధానం: 1. నీరు ఒక మైలు దూరంలోపు లభించనప్పుడు. 2. నీటి ప్రయోగం వల్ల వ్యాధి కలిగే లేక వ్యాధి అధికమయ్యే ఆస్కారమున్నప్పుడు. 3. శత్రుభయం వల్ల నీరు తెచ్చుకోవడం సాధ్యం కానప్పుడు, బావి నుండి నీరు చేదుకోవడం వీలుకాకపోయినప్పుడు,

4. ప్రయాణంలో త్రాగడానికి మటుకే నీరున్నప్పుడు. 5. ప్రయాణంలో వుజూ చేసేందుకు వీలు లేకపోయినప్పుడు. 6. జనాజా నమాజ్ లేక ఈద్ నమాజ్‌కు అందకుండాపొయ్యే ప్రమాదముంటే - తయమ్ముమ్ చెయ్యడం ధర్మ సమ్మతమే.

తయమ్ముమ్ విధానం: పరిశుద్ధత పొందడానికి తయమ్ముమ్ చేస్తున్నానని నియ్యత్ (సంకల్పం) చేసుకోవాలి. తరువాత బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం పఠించి రెండు చేతులూ వ్రేళ్ళతో సహా పరిశుద్ధమయిన పొడి మన్నుపై అదమాలి. ఆ తరువాత చేతుల్ని బాగా విదిలించి ముఖమంతా తడుము కోవాలి. రెండోసారి కూడా రెండు చేతులు పొడిమన్నుపై అదిమి, విదిలించి రెండు చేతుల్ని మోచేతుల వరకు - కుడి చేతిని ఎడమ చెయ్యితోను, ఎడమ చేతిని కుడి చేత్తోనూ తడుముకోవాలి. నీరు ప్రాప్తం కాగానే లేక వ్యాధి దూరం కాగానే తయమ్ముమ్ భంగమవుతుంది. వుజూ చేసుకోవడం తప్పనిసరి. మలమూత్ర విసర్జన తరువాత ఆయా భాగాలను నీరు లేనప్పుడు మట్టిపెడ్డలతోనూ ఆ తరువాత నీటితోనూ శుభ్రపరుచుకోవడం ముఖ్యం.

3. నమాజ్

అయిదు వేళల నమాజులు, రకాతుల సంఖ్య, సమయం

అ) నమాజ్ : ఈమాన్ తరువాత రెండవ ముఖ్యమయిన విధి నమాజ్. ఇది ప్రాజ్ఞులయిన ప్రతి ముస్లిమ్ స్త్రీ పురుషులకు రేయింబవళ్ళల్లో అయిదు వేళలు విధిగా నిర్ణయమయింది. ఏడేళ్ళు నిండగానే బాలబాలికలకు నమాజ్‌ని నిర్దేశించడం విధి.

నమాజ్ నాలుగు రకాలు : 1. ఫర్జ్ నమాజ్ 2. వాజిబ్ నమాజ్ 3. సున్నత్ నమాజ్ (ఇది ఫర్జ్ కాకపోయినా దీన్ని దైవప్రవక్త (సఅసం) క్రమబద్ధంగా చేసేవారు.) 4. నఫిల్ నమాజ్.

ఆ) నమాజ్ వేళలు : 1. ఫజ్ర్ నమాజ్ ఉషోదయం తరువాత సూర్యోదయానికి పూర్వం వరకు చెయ్యవచ్చు. 2. జుహర్ నమాజ్ వేళ సూర్యుడు నడినెత్తి నుండి పడమర వైపునకు మరలిన తరువాత ప్రారంభమయి, ఒక వస్తువు నీడ దానికి రెండింతలయ్యే వరకు ఉంటుంది. 3. అస్ర్ సమయం, జుహర్ సమయం ముగిసిన తరువాత ప్రారంభమయి సూర్యాస్తమయం వరకు ఉంటుంది. 4. మగ్రిబ్ వేళ సూర్యాస్తమయం తరువాత పశ్చిమాన ఎరుపు రంగు కానరానంత వరకు ఉంటుంది. దాదాపు 1 గంట, 15 నిముషాలు. 5. ఇషా వేళ సూర్యాస్తమయానికి గంటన్నర తరువాత ప్రారంభమయి ఉషోదయం వరకు ఉంటుంది. 6. జుమా సమయం: జుహర్ మాదిరిగానే. 7. ఈదుల్ ఫిత్ర్: రమజాన్ రోజా వ్రతాలు ముగిసిన పిదప జరుపుకుంటారు. 8. ఈదుల్ అజ్హా: జిల్‌హజ్జ పదవ తారీఖున జరుపుకుంటారు. ఇది హజ్రత్ ఇబ్రాహీమ్, హజ్రత్ ఇస్మాయీల్ (అలైహిముస్సలామ్) చేసిన మహోన్నత త్యాగానికి జ్ఞాపకార్థం జరుపుకునే పండుగ.

రెండు పండుగల నమాజ్ వేళ, సూర్య కాంతి బాగా వ్యాపించిన తరువాత ప్రారంభమయి, సూర్యుడు నడినెత్తిన ఎక్కేవరకు ఉంటుంది.

❖ ❖ ❖

నమాజుల పట్టిక

నమాజ్ పేరు	ఫర్జ్‌కు పూర్వం సున్నతులు	ఫర్జ్	ఫర్జ్‌కు తరువాత సున్నతులు	నఫిల్ నమాజ్	వాజిబ్ నమాజ్
ఫజ్ర్	2	2	ఫర్జ్ నమాజ్ తరువాత సూర్యోదయం వరకు మరో నమాజ్ లేదు.		
జుహర్	4	4	2	2	—
అస్ర్	4	4	అస్ర్ తరువాత సూర్యాస్తమయం వరకు మరే నమాజ్ లేదు.		
మగ్రిబ్	—	3	2	2	—
ఇషా	4	4	2	2	3
జుమా	2+4	2	4	2	—
ఈదుల్ ఫిత్ర్	పండుగల్లో కేవలం రెండు రకాతుల వాజిబ్ నమాజ్ మాత్రమే చేస్తారు. ఆ తరువాత ఖుత్బా ప్రసంగం జరుగుతుంది.				2
ఈదుల్ అజ్‌హా					2

4. అజాన్ మరియు ఇకామత్

నమాజ్ వేళ అయినప్పుడు దాన్ని సూచించేందుకు 'ముఅజ్జిన్' ఇచ్చే పిలుపు లేక ప్రకటనకు 'అజాన్' అని పేరు. ఇది అరబీ భాషలో బిగ్గరగా చెయ్యబడుతుంది. దాని వచనాలు ఇవి:

అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ అల్లాహ్ గొప్పవాడు (నాలుగుమార్లు)	اَللّٰهُ اَكْبَرْ اَللّٰهُ اَكْبَرْ اَللّٰهُ اَكْبَرْ اَللّٰهُ اَكْبَرْ
అష్హదు అన్‌ల్లా ఇలాహ ఇల్లల్లాహ్, అష్హదు అన్‌ల్లా ఇలాహ ఇల్లల్లాహ్ అల్లాహ్ తప్ప మరేదీ ఆరాధనకు అర్హమయినది కాదని నేను సాక్ష్యమిస్తున్నాను. (రెండు మార్లు)	اَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ اَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ
అష్హదు అన్న ముహమ్మద(్రసూలుల్లాహ్ అష్హదు అన్న ముహమ్మద(్రసూలుల్లాహ్ ముహమ్మద్ (సఅసం) అల్లాహ్ సందేశహరుడని నేను సాక్ష్యమిస్తున్నాను. (రెండు సార్లు)	اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللّٰهِ اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللّٰهِ
హయ్య అలస్సలాహ్, హయ్య అలస్సలాహ్ నమాజ్‌కై రండి, (రెండు మార్లు - కుడి వైపునకు తిరిగి)	حَيَّ عَلَى الصَّلٰوةُ حَيَّ عَلَى الصَّلٰوةُ
హయ్య అలల్ ఫలాహ్, హయ్య అలల్ ఫలాహ్ సాఫల్యం వైపునకు రండి, (రెండు మార్లు - ఎడమ వైపునకు తిరిగి)	حَيَّ عَلَى الْفَلَاحُ حَيَّ عَلَى الْفَلَاحُ
అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ అల్లాహ్ గొప్పవాడు (రెండుసార్లు)	اَللّٰهُ اَكْبَرْ اَللّٰهُ اَكْبَرْ

لَا اِلٰہَ اِلَّا اللّٰہُ

లా ఇలాహ ఇల్లల్లాహ్

అల్లాహ్ తప్ప ఆరాధనకు యోగ్యమయినది ఏదీ లేదు.

ఫజ్ర్ నమాజ్‌కు చేసే అజాన్‌లో 'హయ్యి అలల్ ఫలాహ్' తరువాత

اَلصَّلٰوۃُ خَیْرٌ مِّنَ النَّوْمِ

అస్సలాతు ఖైరుమ్ మినన్నౌమ్

اَلصَّلٰوۃُ خَیْرٌ مِّنَ النَّوْمِ

అస్సలాతు ఖైరుమ్ మినన్నౌమ్

నమాజ్ నిద్ర కంటే మేలయినది. (రెండు మార్లు)

అజాన్ ముగిసిన తరువాత దాన్ని వినేవారు, ప్రకటించే వ్యక్తి (ముఅజ్జిన్) కూడా దరూద్ పఠించి క్రింది దుఆ పఠించాలి.

اَللّٰھُمَّ رَبَّ ھٰذِہِ الدَّعْوَۃِ التَّامَّۃِ وَالصَّلَاۃِ الْقَائِمَۃِ اٰتِ سَیِّدَنَا مُحَمَّدَ نِ الْوَسِیْلَۃَ وَالدَّرَجَۃَ الرَّفِیْعَۃَ الْعَالِیَۃَ الشَّرِیْفَۃَ وَابْعَثْہُ مَقَامًا مَّحْمُوْدَانِ الَّذِیْ وَعَدْتَّہٗ وَارْزُقْنَا شَفَاعَتَہٗ وَاَوْرِدْنَا حَوْضَہٗ یَوْمَ الْقِیٰمَۃِ اِنَّکَ لَا تُخْلِفُ الْمِیْعَادِ ؛

అల్లాహుమ్మ రబ్బ హాజిహి ద్దావతిత్తామ్మతి, వస్సలాతిల్ ఖాయిమతి, ఆతి సయ్యిదినా ముహమ్మదనిల్ వసీలత, వద్దరజతర్రఫీ అతల్ ఆలియత షరీఫత, వబ్ అస్‌హు మఖామ మ్మహ్మూద నిల్లజీ వ అద్తహు, వర్జుఖ్నా షఫాఅతహు, వ ఔరిద్నా హౌజహు యోమల్ ఖియామతి, ఇన్నక లా తుఖ్లిఫుల్ మీఆద్.

ఓ అల్లాహ్! ఈ పరిపూర్ణ (తౌహీద్ - దేవుని ఏకత్వం) ఆహ్వానానికి, స్థిరమయ్యే నమాజ్‌కు ప్రభువా!! ముహమ్మద్ (సఅసం)కు నీ సామీప్యాన్ని, విశిష్ఠతను, ఉన్నత స్థానాన్ని ప్రసాదించు. ప్రళయ దినాన మాకు ఆయన సిఫారసు మహాభాగ్యాన్ని కలుగజెయ్యి; మమ్మల్ని ఆయన కోనేటికి చేరవెయ్యి. నిస్సందేహంగా నీవు నీ వాగ్దానాన్ని భంగం చెయ్యవు.

5. నమాజ్ చేసే పద్ధతి

నమాజ్ పద్ధతిలో ప్రముఖమయింది, ప్రపంచంలో ఏ భూభాగాన ఉన్న వారయినా సరే, నమాజ్ చేసేవారు దైవ గృహమయిన కాబా వైపునకు అభిముఖులయి నిలువాలి. ఇమామ్ (నమాజ్ చేయించే నాయకుడు) మస్జిద్ మహ్రాబ్‌లోను, అనుసరించే ముక్తదీలు బారులు తీరి కాబా వైపునకు తిరిగి నిలిచినప్పుడు ముఅజ్జిన్ ఇకామత్‌ను ప్రకటిస్తాడు. ఇది అజాన్ మాదిరిగానే ప్రకటిస్తాడు. అయితే హయ్య అలస్సలాహ్ తరువాత -

ఖద్ ఖామతిస్సలాత్ قَدْ قَامَتِ الصَّلٰوةُ

నమాజ్ జరుగుతోంది (అని రెండు మార్లు చెప్పి అజాన్‌ను పూర్తి చేస్తాడు.)

(అ) సున్నత్ నమాజ్ వ్యక్తిగతంగా చెయ్యబడుతుంది - రమజాన్‌లో చేసే తరావీహ్ నమాజ్ తప్ప. సున్నత్ నమాజుల రకాతుల వివరాలు నమాజ్ పట్టికలో సూచించడం జరిగింది.

(ఆ) ఫర్జ్ నమాజ్ ఇమామ్ అనుసరణలో, జమాఅత్‌తో సహా చెయ్యబడుతుంది. ఎవరయినా ఫర్జ్ నమాజ్ జమాఅత్‌తో చెయ్యలేకపోతే దాన్ని వ్యక్తిగతంగానే పూర్తి చేసుకోవాలి- సున్నత్ నమాజ్ మాదిరిగా.

నమాజ్ వేళలు, ఫర్జ్ నమాజ్, సున్నత్ నమాజ్, నఫిల్, వాజిబుల్ విత్ర్ నమాజ్ రకాతుల వివరాలు నమాజ్ పట్టికలోనే ఇవ్వడం జరిగింది.

(ఇ) నమాజ్ ప్రారంభించే ముందు నమాజ్ నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం అవసరం. నోటితో - ఏ భాషలోనయినాసరే - పలకడం ఉత్తమం. లేక మనసులో అనుకున్నా సరిపోతుంది.

నియ్యత్ వివరాలు

నమాజ్ చేసేందుకు నిల్చున్నప్పుడు ఏ వేళ నమాజ్ చేస్తున్నామో, ఎన్ని రకతులు చెయ్యబోతున్నామో నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం నమాజ్‌లో ముఖ్యమయిందని చదివాము. ఆ నియ్యత్ అరబీ వచ్చినవారు అరబీ భాషలోను లేదా తమ మాతృభాషలోను లేదా కనీసం ఆ వివరాలను మనసులో అనుకోవడం అత్యంతావశ్యకం. దాని పదాలు ఇలా ఉండాలి.

"నేను....(ఇన్ని)రకతుల....(వేళ) (సున్నత్/ఫర్జ్/నఫిల్/వాజిబ్)నమాజ్ అల్లాహ్ కొరకు, కాబా గృహం వైపునకు అభిముఖమయి చేసే సంకల్పం చేశాను."

అని అనుకుని తక్బీర్ (అల్లాహు అక్బర్) పలకాలి. ఇమామ్ వెనుక అనుసరించి నమాజ్ చేసేవారు తక్బీర్‌కు పూర్వం "ఈ ఇమామ్‌ని అనుసరిస్తూ" అని కూడా అనుకోవాలి.

నమాజ్ ఎలా చెయ్యాలి

1. సున్నత్ నమాజ్ చేసే మాటయితే నియ్యత్ చేసుకుని కిబ్లా వైపునకు తిరిగి నిల్చోవాలి. ఆ తరువాత (ఫర్జ్ నమాజ్ అయితే ముఅజ్జిన్ ఇకామత్ ప్రకటించిన తరువాత) ఇది పఠించండి:

اِنِّىْ وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِيْ فَطَرَ السَّمٰوَاتِ وَالْاَرْضَ حَنِيْفًا وَّ
مَا اَنَا مِنَ الْمُشْرِكِيْنَ

ఇన్నీ వజ్జహ్‌తు వజ్‌హియ లిల్లజీ ఫతరస్సమావాతి వల్ అర్‌జ్ హనీఫం
వ్వమా అన మినల్ ముష్రికీన్

భూమ్యాకాశాలను సృజించిన శక్తి వైపునకు ఏకోన్ముఖుడనయి మరలాను. నేను షిర్క్ (బహుదైవోపాసన) చేసేవారిలోని వాణ్ణి కాను.

2. ఆ తరువాత 'అల్లాహు అక్బర్' అని పలుకుతూ రెండు చేతులూ చెవుల వరకు ఎత్తాలి. వ్రేళ్ళు నిటారుగా ఉంచాలి. అరచెయ్యి కిబ్లా (కాబా) వైపునకు తిరిగి ఉండాలి. బొటన వ్రేళ్ళతో చెవుల క్రింది భాగాన్ని తాకి రెండు చేతులూ క్రిందికి దింపాలి. ఆ తరువాత చేతులు నాభి స్థానంపై కట్టుకోవాలి. ఎడమ చెయ్యిపై కుడి చేయి కట్టుకోవాలి.

3. అప్పుడు సనా పఠించాలి.

సనా:

سُبْحَانَكَ اَللّٰهُمَّ وَبِحَمْدِكَ وَتَبَارَكَ اسْمُكَ وَتَعَالٰى جَدُّكَ
وَلَآ اِلٰـهَ غَيْرُكَ ۔

సుబ్‌హానక అల్లాహుమ్మ వ బిహమ్దిక వతబారకస్ముక వతఆలా జద్దుక వలా ఇలాహ గైరుక్.

అల్లాహ్, నీవు పరిశుద్ధమయినవాడివి. స్తోత్రం కూడా నీకే చెల్లు. నీ పేరు ఎంతో శుభప్రదమయింది. నీ గొప్పతనం ఎంతో ఉన్నతమయింది. నీవు తప్ప మరే ఆరాధ్యుడే లేడు.

4. ఆ తరువాత,

اَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ

అవుజు బిల్లాహి
మినష్షయితా నిర్రజీమ్
అని పఠించాలి.

అల్లాహ్ శరణు వేడుకుంటున్నాను - ఛీత్కరింపబడిన షైతాన్ బారి నుండి.

5. **ఫాతిహా సూరా** పఠించాలి:

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

అపార కృపాశీలుడు, పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ

అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్

స్తోత్రం అల్లాహ్ కొరకే. ఆయన సకల లోకాలకు ప్రభువు.

الرَّحْمٰنِ الرَّحِيْمِ

అర్రహ్మా నిర్రహీమ్

కృపాశీలుడు, కరుణామయుడు

مٰلِكِ يَوْمِ الدِّيْنِ

మాలికి యౌమిద్దీన్

తీర్పు దినపు యజమాని

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ

ఇయ్యాక న'బుదు

వ ఇయ్యాక నస్తయీన్

మేము నిన్నే ఆరాధిస్తాము, సహాయం కొరకు నిన్నే అర్థిస్తాము.

اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ

ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ్

మాకు సన్మార్గాన్ని చూపు

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ

సిరాతల్లజీన అన్అమ్త అలైహిమ్

ఎవరిపైనయితే నీవు బహుమానాలను కురిపించావో

غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ

గైరిల్ మగ్జూబి అలైహిమ్,

వలజ్జాల్లీన్ (ఆమీన్)

ఎవరిపైనయితే నీ ఆగ్రహం వర్షించలేదో మరెవరయితే మార్గభ్రష్టులు కాలేదో- (వారి మార్గాన్ని!)

దీన్ని ముగించి 'ఆమీన్' (అలాగే జరుగుగాక) అని పలుకాలి.

6. ఆ తరువాత దివ్యఖుర్ఆన్‌లో బాగా జ్ఞాపకమున్న ఏదయినా సూరాని లేక దాని భాగాన్ని పఠించాలి. జమాఅత్‌తో నమాజ్ చేసేటప్పుడు ఇమామ్ పఠిస్తాడు. ఇమామ్, ఫజ్ర్, మగ్‌రిబ్, ఇషా నమాజుల్లో బిగ్గరగాను; జుహర్, అస్ర్ నమాజుల్లో నిశ్శబ్దంగానూ పఠించాలి. సాధారణంగా పఠించబడే కొన్ని చిన్న చిన్న సూరాలు ఈ పుస్తకం చివరన పొందుపరిచాము. పాఠకులు నేర్చుకోవడానికి సులువుగా ఉండాలని తెలుగు లిపిలో కూడా ఈ సూరాలు ముద్రించాము.

ఉదాహరణకు ఇఖ్లాస్ సూరా :

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్
అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ①

ఖుల్ హు వల్లాహు అహద్
చెప్పు, ఆయన అల్లాహ్, ఒక్కడే ఒక్కడు.

اَللّٰهُ الصَّمَدُ ②

అల్లాహుస్సమద్
అల్లాహ్ అందరి పట్ల నిరపేక్షాపరుడు, అందరూ ఆయన సమక్షంలో అగత్యపరులే.

لَمْ يَلِدْ ۙ وَلَمْ يُوْلَدْ ③

లమ్ యలిద్ వలమ్ యూలద్
ఆయనకూ సంతానం లేదు, మరి ఆయనా ఎవరికీ సంతానం కాదు.

وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا اَحَدٌ ④

వలమ్ యకుం ల్లహు కుఫువన్ అహద్
మరే ఒక్కడూ ఆయనకు సహవర్తికాడు.

7. తరువాత అల్లాహు అక్బర్
అని పలుకుతూ రుకూ చెయ్యాలి.
అంటే నడుము, తల రెండూ
ఒకే స్థాయిలో ఉండేలా వంగాలి.
అరచేతుల్ని మోకాళ్ళపై ఆనించాలి.

అప్పుడు ఈ వచనం మూడు మార్లు పలకాలి.

సుబ్‌హాన రబ్బి అల్ అజీమ్ سُبْحَانَ رَبِّيَ الْعَظِيْمِ

మహోజ్వలుడయిన నా ప్రభువు పరమ పవిత్రుడు.

8. ఆ తరువాత తిరిగి లేస్తూ చేతులు క్రిందికి వదిలేసి నిలుచోవాలి. అప్పుడు

సమి అల్లాహు లిమన్ హమిద, سَمِعَ اللّٰهُ لِمَنْ حَمِدَهٗ

అల్లాహుమ్మ రబ్బనా లకల్ హమ్ద్ اَللّٰهُمَّ رَبَّنَا لَكَ الْحَمْدُ

అల్లాహ్, తన్ను స్తుతించిన వానిని వింటాడు. ప్రభువా స్తోత్రం నీకే చెల్లు అని పఠించాలి.

9. ఆ తరువాత అల్లాహు అక్బర్ (దేవుడు గొప్పవాడు) అని పలుకుతూ సజ్దా చెయ్యాలి.



సజ్దా (సాష్టాంగ ప్రణామం) లో రెండు కాళ్ళ బొటనవ్రేళ్ళు, రెండు మోకాళ్ళు, రెండు అరచేతులు, ముక్కు, నుదురు ఇవన్నీ నేలను తాకాలి. అప్పుడు

సుబ్‌హాన రబ్బిఅల్ ఆలా سُبْحَانَ رَبِّيَ الْاَعْلٰى

ఉన్నతుడయిన నా ప్రభువు పరిశుద్ధుడు అని మూడు సార్లు పఠించాలి.

10. అప్పుడు అల్లాహు అక్బర్ (దేవుడు గొప్పవాడు) అని పలుకుతూ కొన్ని సెకన్లు కూర్చోవాలి. ఎడమ కాలిని పరిచి, కుడికాలి వ్రేళ్ళ ఆధారంగా కూర్చోవాలి. రెండు చేతులు తొడలపై మోకాళ్ళ దగ్గర ఉంచాలి. ఆ పిదప తిరిగి సజ్దా చేస్తూ,

సుబ్‌హాన రబ్బిఅల్ ఆలా سُبْحَانَ رَبِّيَ الْاَعْلٰى

అని మూడు సార్లు పఠించాలి.

11. ఆ తరువాత లేచి నిలబడుతూ అల్లాహు అక్బర్ అని పలకాలి. అప్పుడు ప్రారంభంలో నిలబడినట్లే కుడి చెయ్యి, ఎడమ చెయ్యిపై వేసి కట్టుకుని నిల్చోవాలి. ఇక ఒక రకాత్ ముగిసింది, రెండవ రకాత్ ప్రారంభమయింది. ఇందులో ఫాతిహా సూరా (పేజ్.19), మరో సూరా (ఉదాహరణకు అన్‌నాస్ సూరా) పఠించాలి.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్
అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

قُلْ اَعُوْذُ بِرَبِّ النَّاسِ ۙ
కుల్ అవుజు బి రబ్బిన్నాస్
పలుకు, నేను శరణు వేడుతున్నాను, మానవుల ప్రభువును,

مَلِكِ النَّاسِ ۙ
మలికిన్నాస్
మానవుల విరాట్టును,

اِلٰهِ النَّاسِ ۙ
ఇలా హిన్నాస్
మానవుల నిజ ఆరాధ్యుడిని-

مِنْ شَرِّ الْوَسْوَاسِ ڏ الْخَنَّاسِ ۙ
మిన్ షర్రిల్ వస్వాసిల్ ఖన్నాస్
మాటిమాటికీ మరలివచ్చి కుశంకలు రేపేవాని చెడు నుండి

الَّذِىْ يُوَسْوِسُ فِىْ صُدُوْرِ النَّاسِ ۙ
అల్లజీ యువస్ విసు ఫీసుదూరిన్నాస్
వాడు జనుల హృదయాలలో కుశంకలు రేపుతూ ఉంటాడు.

مِنَ الْجِنَّةِ وَالنَّاسِ
మినల్ జిన్నతి వన్నాస్
వాడు జిన్నులలోని వాడు కావచ్చు, మానవులలోని వాడూ కావచ్చు.

12. ఆ తరువాత అల్లాహు అక్బర్ అంటూ ఒక రుకూ రెండు సజ్దాలు మొదటి రకాత్ మాదిరిగానే చెయ్యాలి. రెండు సజ్దాలు చేసిన తరువాత కూర్చోవాలి. రెండు రకతుల తరువాత కూర్చునే దాన్ని 'కఅద' అనంటారు.



కఅదలో 'తషహ్హుద్' లేక 'అత్తహియ్యాత్' పఠించాలి:

اَلتَّحِيَّاتُ لِلّٰهِ وَالصَّلَوٰاتُ وَالطَّيِّبَاتُ اَلسَّلَامُ عَلَيْكَ
اَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللّٰهِ وَبَرَكَاتُهٗ اَلسَّلَامُ عَلَيْنَا وَ
عَلٰى عِبَادِ اللّٰهِ الصَّالِحِيْنَ اَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ
وَاَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ٥

అత్తహియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యిబాతు అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వరహ్మతుల్లాహి వ బరకాతుహు. అస్సలాము అలైనా వ అలా ఇబాదిల్లాహిస్సాలిహీన్. అష్హదు అఁల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహ్.

సకల శరీర సంబంధమయిన, ధన సంబంధమయిన, నోటి సంబంధ మయిన ఆరాధనలు అల్లాహ్‌కే చెల్లు. ఓ ప్రవక్తా! మీపై శాంతి నెలకొనుగాక, అల్లాహ్ కారుణ్యం, ఆయన శుభాలు వర్షించుగాక! మాపై, అల్లాహ్ దాసులయిన సజ్జనులపై శాంతి నెలకొనుగాక. అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. ముహమ్మద్(సఅసం) అల్లాహ్ దాసుడు, సందేశహరుడని కూడా నేను సాక్ష్యమిస్తున్నాను.

అష్హదు అఁల్లా ఇలాహ ఇల్లల్లాహు అని పఠించేటప్పుడు చూపుడు వ్రేలు (కలిమా వ్రేలు)ను సూచనప్రాయంగా లేవనెత్తి మళ్ళీ మామూలుగా ఉంచివెయ్యాలి.

13. రెండు రకతుల నమాజ్ అయితే తషహ్హుద్ తరువాత దిగువన ఇచ్చిన దరూదె ఇబ్రాహీమి పఠించాలి :

اَللّٰھُمَّ صَلِّ عَلٰی مُحَمَّدٍ وَّعَلٰی اٰلِ مُحَمَّدٍ کَمَا صَلَّیْتَ عَلٰی اِبْرَاھِیْمَ وَعَلٰی اٰلِ اِبْرَاھِیْمَ اِنَّکَ حَمِیْدٌ مَّجِیْدٌ اَللّٰھُمَّ بَارِکْ عَلٰی مُحَمَّدٍ وَّعَلٰی اٰلِ مُحَمَّدٍ کَمَا بَارَکْتَ عَلٰی اِبْرَاھِیْمَ وَعَلٰی اٰلِ اِبْرَاھِیْمَ اِنَّکَ حَمِیْدٌ مَّجِیْدٌ ٥

అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్, వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదున్మ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమాబారక్త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదున్మ్మజీద్.

అల్లాహ్! ఏ విధంగానయితే నీవు ఇబ్రాహీమ్ పైనా, ఇబ్రాహీమ్ అనుచరుల పైనా నీ కారుణ్యాన్ని, నీ శుభాలను అవతరింపజేశావో అదే విధంగా ముహమ్మద్‌పైనా, ముహమ్మద్ అనుచరులపైనా నీ కారుణ్యాన్ని, నీ శుభాలను వర్షింపజెయ్యి. నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు నీవే పరమ పవిత్రుడవు.

14. దీని తరువాత దిగువన ఇచ్చిన దుఆ (దుఆయె మాసూరా) పఠించాలి.

اَللّٰھُمَّ غْفِرْلِیْ وَلِوَالِدَیَّ وَلِاُسْتَاذِیْ وَلِجَمِیْعِ الْمُؤْمِنِیْنَ وَالْمُؤْمِنَاتِ وَالْمُسْلِمِیْنَ وَالْمُسْلِمَاتِ الْاَحْیَاءِ مِنْھُمْ وَالْاَمْوَاتِ اِنَّکَ مُجِیْبُ الدَّعْوَاتِ بِرَحْمَتِکَ یَا اَرْحَمَ الرَّاحِمِیْنَ -

అల్లాహుమ్మగ్ఫిర్‌లీ వలివాలిదయ్య వలి ఉస్తాజీ వలిజమీయిల్ మూమినీన వల్ మూమినాతి వల్ ముస్లిమీన వల్ ముస్లిమాతి, అల్ అహ్యాయి మిన్‌హుమ్ వల్ అమ్వాతి ఇన్నక ముజీబుద్దాఅవాతి బిరహ్మతిక యా అర్హమర్రాహిమీన్.

ఓ అల్లాహ్! మన్నింపు ప్రసాదించు- నాకు, నా తల్లిదండ్రులకు, నా గురువులకు, విశ్వసించిన స్త్రీ పురుషులకు, నీ విధేయులయిన స్త్రీ పురుషులకు- వీరిలో సజీవులయిన వారికి మృతులయిన వారికి. నిస్సందేహంగా నీవు మొరలాలకించే వాడవు- నీ కారుణ్యంతో- ఓ కరుణాగ్రేసర స్వామీ!

15. చివరన నమాజ్‌ను ముగించేటప్పుడు మొదట కుడి వైపునకు తరువాత ఎడమ వైపునకు మరలి,

اَلسَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللّٰهِ ٥

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి

శాంతి, అల్లాహ్ కారుణ్యం నీపై కలుగుగాక అని పలకాలి.

దీనితో నమాజ్ ముగిసింది.

16. ముఖ్య విషయాలు :

(అ) సున్నత్ నమాజులు వ్యక్తిగతంగానే చెయ్యాలి.

(ఆ) ఫర్జ్ నమాజులు వీలయినంత వరకు సామూహికంగా (జమాఅత్‌తో) అదీ మస్జిదుల్లో చెయ్యడం అవసరం.

(ఇ) ఇమామ్ వెనకాల జమాఅత్‌తో పాటు చేసే నమాజుల్లో నియ్యత్ వచనాల్లో ఇమామ్‌ను అనుసరిస్తూ ప్రార్థన జరుపుతున్నానని పలకాలి.

(ఈ) ఏ కారణంవల్లనయినా ఫర్జ్ నమాజ్ జమాఅత్‌తోపాటు చెయ్యడం సాధ్యపడకపోతే వ్యక్తిగతంగానయినా సరే తప్పక చెయ్యాలి.

(ఉ) జమాఅత్‌తో చేసే నమాజ్‌లో ఎవరయినా ఆలస్యంగా వస్తే వెంటనే జమాఅత్‌లో పాల్గొని ఇమామ్‌ను అనుసరించాలి. ఆలస్యంగా వచ్చిన వ్యక్తి ఒక రకాత్ లేక అధికమో కోల్పోతే, అతను, ఇమామ్ సలామ్ చెప్పి ముగించినప్పుడు తాను సలామ్ పలకకుండా లేచి తప్పిన రకాతులు పూర్తి చేసుకోవాలి. ఆలస్యంగా వచ్చిన వారు ఒక రకాత్‌లో రుకూకు పూర్వం చేరినట్లయితే వారికి ఆ రకాత్ లభించినట్లే. ఒకవేళ రుకూ తరువాత చేరినట్లయితే, ఆ రకాతు తప్పిపోయినట్లే. దాన్ని చివరన పూర్తి చేసుకోవాలి.

(ఊ) జమాఅత్‌తో చేసే నమాజ్‌లో ముక్తదీ (అనుసరించేవారు) కేవలం ఇమామ్‌ను అనుసరించాలి. ఆయన కంటే ముందు ఏదీ ఆచరించ రాదు.

(ఎ) జమాఅత్‌తో చేసే నమాజ్‌లో ఇమామ్ సూరాలు పఠిస్తున్నప్పుడు ముక్తదీలు నిశ్శబ్దంగా వినాలి.

(ఏ) జమాఅత్‌తో చేసే నమాజుల్లో ఫజ్ర్, మగ్‌రిబ్, ఇషా నమాజుల్లో తొలి రెండు రకాతుల్లో ఇమామ్ సూరాలు బిగ్గరగా పఠిస్తారు. జుహర్, అస్ర్ నమాజుల్లో నిశ్శబ్దంగా పఠించాలి.

(ఐ) వ్యక్తిగతంగా నమాజ్ చేసుకునేవారు ఫజ్ర్, మగ్‌రిబ్, ఇషా నమాజుల్లో తొలి రెండు రకాతులు బిగ్గరగానయినా లేదా నిశ్శబ్దంగానయినా పఠించవచ్చు.

17. మూడు రకాతులు లేక నాలుగు రకాతుల నమాజ్ చేస్తున్నప్పుడు, రెండు రకాతులు చేసి కఅదలో కూర్చొని తషహ్హుద్ పఠించి, అష్హదుఅం ల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వరసూలుహు పఠించి, అల్లాహు అక్బర్ అంటూ లేచి మిగతా రకాతులు

పూర్తి చేసుకోవాలి. ఫర్జ్ నమాజ్ అయితే మిగతా రకాతుల్లో ఫాతిహా సూరా పఠించి రుకూ సజ్దాలు చేసుకోవాలి. సున్నత్ లేక నఫిల్ అయితే ఫాతిహా సూరాతో పాటు మరే సూరా అయినా పఠించాలి. చివరన తషహ్హుద్, దరూదే ఇబ్రాహీమి, దుఆ పఠించి, సలామ్ చెప్పి నమాజ్ ముగించుకోవాలి.

18. నమాజ్ ముగిసిన తరువాత దుఆ (వేడుకోలు) చేసుకోవడం సున్నత్. అలాంటి ఒక దుఆ ఇక్కడ ప్రస్తావిస్తున్నాము....

اَللّٰهُمَّ اَنْتَ السَّلَامُ وَمِنْكَ السَّلَامُ وَاِلَيْكَ يَرْجِعُ السَّلَامُ حَيِّنَا
رَبَّنَا بِالسَّلَامِ وَاَدْخِلْنَا بِرَحْمَتِكَ دَارَ السَّلَامِ تَبَارَكْتَ رَبَّنَا
وَتَعَالَيْتَ يَا ذَا الْجَلَالِ وَالْاِكْرَامِ ۝

అల్లాహుమ్మ అన్తస్సలాము వ మిన్కస్సలాము, వ ఇలైకయర్‌జి ఉస్సలాము. హయ్యినా రబ్బనా బిస్సలాము. వ అద్ ఖిల్‌నా బి రహ్మతిక దారస్సలాము. తబారక్త రబ్బనా వ తఆలైత యా జల్‌జలాలివల్ ఇక్రామ్.

ఓ అల్లాహ్! శాంతినిచ్చేవాడవు నీవే, నీ వద్దనే శాంతి ప్రాప్తిస్తుంది. అది నీ వైపునకే మరలుతుంది కూడా. ఓ మా ప్రభూ! మా జీవితకాలం మేము శాంతి శ్రేయాలతో జీవించనీ. నీ కారుణ్యానుగ్రహాలతో మమ్మల్ని నీ శాంతి నిలయం (స్వర్గం)లో ప్రవేశింపజెయ్యి. ఓ మా ప్రభూ! నీవు సకల శుభాలకు నిలయం. నీవు మహోన్నతుడవు. పరమోత్తముడవు. ఓ వైభవోపేత, పరమాదరణీయ ప్రభువా!

19. ఫర్జ్, సున్నత్, నఫిల్, వాజిబ్, విత్ర్, జుమా, ఈదైన్- అన్ని నమాజులు పైన వివరించిన తీరులోనే చెయ్యాలి.

6. విత్ర్, తహజ్జుద్ మరియు తరావీహ్ నమాజ్

1. విత్ర్ నమాజ్: ప్రతి రాత్రి ఇషా నమాజ్ తరువాత మూడు రకాతుల విత్ర్ నమాజ్ చెయ్యడం అవసరం. దీన్ని ముందు చెప్పినట్లు వ్యక్తిగతంగానే చెయ్యాలి. రమజాన్‌లో మాత్రం తరావీహ్ తరువాత జమాఅత్‌తో చేస్తారు. మొదటి రెండు రకాతులు మామూలుగానే చెయ్యాలి. రెండవ రకాత్‌లో తషహ్హుద్ పఠించిన తరువాత మూడవ రకాతు కొరకు లేచి నిలబడాలి. ఫాతిహా సూరా ఆ తరువాత మరేదయినా సూరా మామూలుగా పఠించి రుకూలోకి పొయ్యే ముందు 'అల్లాహు అక్బర్' అంటూ రెండు చేతులు చెవుల వరకు ఎత్తి తిరిగి మామూలుగా కట్టుకోవాలి. అప్పుడు కునూత్ దుఆ పఠించాలి.

اَللّٰهُمَّ اِنَّا نَسْتَعِيْنُكَ وَنَسْتَغْفِرُكَ وَنُؤْمِنُ بِكَ وَنَتَوَكَّلُ
عَلَيْكَ وَنُثْنِيْ عَلَيْكَ الْخَيْرَ وَنَشْكُرُكَ وَلَا نَكْفُرُكَ
وَنَخْلَعُ وَنَتْرُكُ مَنْ يَّفْجُرُكَ اَللّٰهُمَّ اِيَّاكَ نَعْبُدُ وَلَكَ
نُصَلِّيْ وَنَسْجُدُ وَاِلَيْكَ نَسْعٰى وَنَحْفِدُ وَنَرْجُوْ رَحْمَتَكَ
وَنَخْشٰى عَذَابَكَ اِنَّ عَذَابَكَ الْجِدَّ بِالْكُفَّارِ مُلْحِقٌ ٥

అల్లాహుమ్మ ఇన్నా నస్తయీనుక వనస్తగ్ ఫిరుక, వనూ'మినుబిక, వ నతవక్కలు అలైక, వనుస్ని అలైకల్ ఖైర, వనష్ కురుక, వలా నక్ఫురుక వనఖ్లఉ, వనత్‌రుకు మ(య్యఫ్ జురుక అల్లాహుమ్మ ఇయ్యాక న'బుదు వలకనుసల్లి, వనస్‌జుదు, వ ఇలైక నస్అ, వనహ్‌ఫిదు వనర్జూ రహ్మతిక వనఖ్షా అజాబక, ఇన్న అజాబకల్ జిద్ద బిల్ కుఫ్ఫారి ములొహిఖ్.

ఓ అల్లాహ్, మేము సహాయానికై నిన్నే అర్థిస్తున్నాము. మన్నింపునకై నిన్నే వేడుకుంటున్నాము. నిన్నే విశ్వసిస్తున్నాము, నీపైనే భరోసా చేస్తున్నాము. ఉత్తమ రీతిలో నీ స్తుతినే చేస్తున్నాము. నీకే కృతజ్ఞులమయి ఉంటాము.

నీ పట్ల కృతఘ్నత తలపెట్టము. నీ అవిధేయునికి దూరంగా ఉంటాము, అతన్ని వదులుకుంటాము. ఓ అల్లాహ్, మేము నిన్నే ఆరాధిస్తాము, నీ కొరకే నమాజ్ చేస్తాము సజ్దా చేస్తాము, నీ మార్గంలోనే పరుగిడుతాము, ఉరకలు వేస్తాము. నీ కారుణ్యాన్నే ఆశిస్తాము. నీ ఆగ్రహానికి భయపడతాము. నిస్పందేహంగా నీ ఆగ్రహం తిరస్కారులపై విరుచుకుపడుతుంది.

కునూత్ దుఆ పఠించి రుకూ, రెండు సజ్దాలు చేసి చివరి కఅదాలో తషహ్హుద్, దరూదె ఇబ్రాహీమి, దుఆయె మాసూరా (సాంప్రదాయిక ప్రార్థన) పఠించి, సలామ్ పలికి నమాజ్ పూర్తి చెయ్యాలి.

గమనిక : (అ) రమజాన్ నెలలో ఈ విత్ర్ నమాజ్‌ను తరావీహ్ ముగిసిన తరువాత జమాఅత్‌తో పాటు సామూహికంగా చేస్తారు.

(ఆ) ఈ సామూహిక విత్ర్ నమాజ్‌లో ఇమామ్ మూడు రకాతుల్లోనూ సూరాని బిగ్గరగా పఠిస్తారు.

(ఇ) కునూత్ దుఆ కంఠస్థం అయ్యే వరకు ఈ దుఆను పఠించి నమాజ్ చేసుకోవచ్చు, అయితే కునూత్ దుఆను తొందరగా నేర్చుకోవాలి.

رَبَّنَا اٰتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ
حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ ۝

రబ్బనా ఆతినా ఫిద్దునియా హసనతఁ వ్వ ఫిల్ అఖిరతి హసనతఁవ్వ ఖినా అజాబన్నార్.

ఓ ప్రభూ! ఇహలోకపు మంచినీ మాకు ప్రసాదించు, పరలోకపు మంచినీ మాకు ప్రసాదించు; మమ్మల్ని నరకాగ్ని శిక్ష నుండి రక్షించు.

2. తహజ్జుద్ నమాజ్ : తహజ్జుద్ నమాజ్‌ను అర్ధరాత్రి తరువాత ఉషోదయానికి పూర్వం చేస్తారు. ఇది రెండేసి రకాతులుగా 8 రకాతుల

నమాజ్ చెయ్యడం సున్నత్. తహజ్జుద్ నమాజ్ చేసేవారు ఇషాలో విత్ర్ నమాజ్ చెయ్యకుండా తహజ్జుద్ తరువాత చెయ్యడం ఉత్తమం. మహనీయ ముహమ్మద్ తహజ్జుద్ ప్రాముఖ్యతను ఎంతో నొక్కి చెప్పారు. ఇదే నమాజ్ రమజాన్‌లో తరావీహ్ నమాజ్‌లో అంతర్భాగమయిపోతుంది.

3. తరావీహ్ నమాజ్ : ఇది సున్నతె ముఅక్కిద (తాకీదు చెయ్యబడిన సున్నత్) అనబడుతుంది. దీన్ని రమజాన్ నెలలో ఇషా తరువాత రెండేసి రకాతులుగా 20 రకాతులు చెయ్యడం జరుగుతుంది. ప్రతి నాలుగు రకాతుల తరువాత కొంత విశ్రాంతి తీసుకోవడం చేతనే దీన్ని 'తరావీహ్' నమాజ్ అని అంటారు. సాధారణంగా తరావీహ్ నమాజ్ చేయించే ఇమాములు హాఫిజ్‌లు (దివ్యఖుర్ఆన్ స్మర్తలు)గా ఉంటారు. వారు దివ్యఖుర్ఆన్‌ని క్రమంగా 27 రోజుల్లో పూర్తి చేస్తారు. ఏ కారణాలవల్లనయినా సామూహికంగా (జమాఅత్‌తో) తరావీహ్ నమాజ్ చెయ్యడం సాధ్యపడకపోతే దాన్ని వ్యక్తిగతంగా కూడా చేసుకోవచ్చు. తరావీహ్ తరువాత 3 రకాతుల విత్ర్ కూడా జమాఅత్‌తో చెయ్యడం పరిపాటి.

7. జుమా నమాజ్

శుక్రవారం నాడు చెయ్యబడే జుమా నమాజ్, సాధారణంగా చేసే జుహర్ నమాజ్ స్థానంలో చెయ్యబడుతుంది. ఇది ఫర్జ్ (విధి) అయిన నమాజ్. ఇందులో వారానికి ఒకసారి శుక్రవారం నాడు ప్రజలకు ఇస్లామ్ బోధనలు సామూహికంగా వినిపించేందుకు, ప్రజల సరయిన శిక్షణకు వీలు కల్పించడం జరిగింది. దీనికి రెండు అజాన్‌లు ప్రకటించబడతాయి. ఒకటి సూర్యుడు నడి నెత్తి నుండి పడమటికి ఒరిగిన తరువాత ప్రారంభంలోనూ, రెండవది జనులందరూ సమావేశమయిన తరువాత ఖుత్బా (ప్రసంగం)కు పూర్వం. మొదటి అజాన్‌కు ప్రజలంతా సమావేశమయిన తరువాత ఇమామ్ మింబర్ (వేదిక) నెక్కి కూర్చుంటాడు. అప్పుడు ముఅజ్జిన్ రెండవ అజాన్ పలుకుతాడు.

అప్పుడు ఇమామ్ ఖుత్‌బా (ప్రసంగాన్ని) ప్రారంభించడానికి మింబర్ (వేదిక)పై నిలబడి దైవస్తోత్రం చేసిన తరువాత ఖుర్‌ఆన్ హదీసుల బోధనల్ని వినిపిస్తాడు. వాటిని బోధపరిచేందుకు అర్థాన్ని చెబుతాడు, వివరణలిస్తాడు. ఇలా తొలి ఖుత్బా ముగించి కొంతసేపు మింబర్‌పై కూర్చుని విశ్రాంతి తీసుకుంటాడు. ఆ తరువాత తిరిగి మింబర్‌పై నిలబడి రెండవ ఖుత్బాను (ప్రసంగాన్ని) చేస్తాడు. ఖుత్బాలో ముస్లిముల శ్రేయసంక్షేమాలకు సంబంధించిన, వృద్ధి వికాసాలకు సంబంధించిన ఏ విషయమయినా చెప్పవచ్చు. సామాజిక సంస్కరణ, విద్య, ఆర్థిక విషయాల మార్గదర్శకత్వం, కుటుంబ, వ్యక్తిగత, నైతిక ఆధ్యాత్మిక సమస్యల పరిష్కారం, సాంఘిక, రాజకీయ విషయాల ప్రస్తావన ఏదయినా ఈ ఖుత్బాల్లో ప్రస్తావించడానికి వీలుంది. అయితే అన్ని విషయాలూ దివ్యఖుర్‌ఆన్, హదీసులు, మహాప్రవక్త (సఅసం) బోధనలు, ఆదర్శాలకు అనుగుణంగానే ఉండాలి.

ఈ విధంగా రెండవ ఖుత్బా ముగియగానే ఇమామ్ మింబర్ దిగి నమాజ్ చేయించే ముసల్లా మీదికి వస్తాడు. ముఅజ్జిన్ ఇకామత్ చెప్పగానే ఇమామ్ రెండు రకాతుల జుమా ఫర్జ్ నమాజ్ చేయిస్తాడు. ఫర్జ్ తరువాత జనులు వ్యక్తిగతంగా సున్నత్ నమాజులు చేసుకుంటారు. జుమా నమాజ్ చేసిన వారు జుహర్ నమాజ్ చెయ్యనవసరం లేదు. ఎవరయినా ఏ కారణాల వల్లనయినా జుమా నమాజ్‌లో పాల్గొనలేకపోతే వారు మామూలుగా జుహర్ నమాజ్ చేసుకోవాలి.

గమనిక : (అ) జుమా కోసం చెయ్యబడే తొలి అజాన్‌కు తరువాత నమాజ్ ముగించి బయటికి వచ్చే వరకు వ్యాపారం, ఇతరత్రా లావాదేవీలు నిషిద్ధం. (ఆ) జుమా నమాజ్ తరువాత తమ వ్యవహారాల్లోకి వెళ్ళి బ్రతుకు తెరువు కోసం కృషి చెయ్యడం, దైవానుగ్రహాన్ని అన్వేషించడం ఉత్తమం.

(ఇ) ఎవరయినా ఆలస్యంగా వచ్చి జుమా నమాజ్‌లో చేరినట్లయితే ఇమామ్ సలామ్ పలికిన తరువాత లేచి తప్పిపోయిన రకాత్ లేక రకాతుల్ని పూర్తి చేసుకోవచ్చు.

8. కజా నమాజ్

తప్పిపోయిన నమాజ్‌ను పూర్తి చేసుకోవడాన్ని కజా నమాజ్ అనంటారు. ఫర్జ్ నమాజ్ అనివార్యమయింది గనుక ఎవరయినా ఏ నమాజ్ అయినా ఏ కారణం వల్లనయినా చెయ్యలేకపోతే దాని 'కజా' వీలయినంత తొందరలో నెరవేర్చడం అవసరం. ఫర్జ్ మరియు వాజిబ్ నమాజ్‌లకు మాత్రమే కజా వర్తిస్తుంది. తప్పిపోయిన నమాజుల క్రమాన్ని కజా నిర్వర్తించేటప్పుడు పాటించడం మంచిది.

కజా నమాజ్ చేసేవారు తమ నియ్యత్‌లో ఇది ఫలానా సమయానికి చెందిన ఫర్జ్ నమాజ్‌కు కజా అని నియ్యత్ చేసుకోవాలి.

ఎవరయినా వ్యాధిగ్రస్తులయితే మస్జిద్‌కు వెళ్ళి నిలబడి నమాజ్ చెయ్యలేకపోతే కూర్చుని లేక పరుండే అయిదు వేళల నమాజ్‌ను ఆచరించాలి. రుకూ సజ్దాలను సంకేతాలతోనయినా వీలయినంత వరకు ఆచరించడం మంచిది.

9. కస్ర్ నమాజ్

48 మైళ్ళు లేక దానికంటే అధిక దూరం ప్రయాణం చేసే వారికి షరీఅత్‌లో ఓ మినహాయింపు ఉంది. వారు 4 రకాతుల ఫర్జ్ నమాజును రెండు రకాతులుగానే చెయ్యాలి. దాన్ని షరీఅత్‌లో కస్ర్ నమాజ్ అనంటారు. అయితే ప్రయాణం చేసి గమ్యస్థానంలో 15 రోజులు లేక దానికి అధికకాలం బస చేసే సంకల్పం ఉంటే అప్పుడు కస్ర్ చెయ్యరాదు. పూర్తి నమాజ్ చెయ్యాలి. ఫజ్ర్ మరియు మగ్రిబ్ నమాజులకు కస్ర్ లేదు. ఇమామ్ కస్ర్ చెయ్యని వాడయి (ఆ ఊరి వ్యక్తి) ఉండి, ముక్తదీలు ప్రయాణీకులయి ఉంటే ప్రయాణీకులు ఇమామ్ అనుసరణలో పూర్తి నమాజ్ చెయ్యాలి. ఇమామ్ ప్రయాణీకుడయి ముక్తదీలు కస్ర్ చేయని వారయి (ఆ ఊరి వారు) ఉంటే ఇమామ్ కస్ర్ చేస్తాడు. ఇమామ్ సలామ్ పలికి నమాజ్ ముగించగానే ముక్తదీలు సలామ్ పలకకుండా లేచి నిలబడాలి. మిగతా రెండు రకాతులు పూర్తి చేసుకోవాలి. ఈ రెండు రకాతుల్లో కేవలం ఫాతిహా సూరా మాత్రమే

పఠించి ఇతర సూరా పఠించకుండా రుకూ, సజ్దాలు మామూలుగా చేసుకుని నమాజ్ పూర్తి చేసుకోవాలి.

ప్రయాణంలో ఎవరికయినా నమాజ్ కజా అయినట్లయితే అతను తిరిగి ఇంటికి చేరిన తరువాత దాన్ని పూర్తి చెయ్యదలచుకుంటే కస్ర్ నమాజ్‌నే చెయ్యాలి. అలాగే ఎవరయినా ప్రయాణానికి పూర్వం ఏ నమాజ్ అయినా కజా చేసుకుంటే, ప్రయాణంలో దాన్ని పూర్తి చేయదలచినా ఆ నమాజ్ పూర్తిగా చెయ్యవలసిందే. కస్ర్ చెయ్యడానికి వీల్లేదు. ఎవరయినా నిర్ణీత కాలం దృష్టిలో లేకుండా ప్రయాణం చేసి పని పూర్తవగానే మరలాలనుకుంటే అప్పుడు కస్ర్ నమాజ్ చెయ్యడమే ఉత్తమం. ఆ విధంగా ముందే నిర్ణయం లేకుండా ప్రయాణావస్థలో అతను 15 రోజులకు అధికంగా గడిపినా నమాజ్ కస్ర్ చెయ్యాలి.

10. సహూ సజ్దా

ఎవరయినా నమాజ్‌లో ఏదయినా తప్పుచేస్తే, లేక చేసిన రకాతుల సంఖ్య మరిచిపోతే, ఏదయినా వాజిబ్‌ని మరిచిపోతే, లేక ఏదయినా వాజిబ్ లేక ఫర్జ్ తారుమారయితే సహూ సజ్దా చెయ్యవలసి ఉంటుంది. అది చేస్తే నమాజ్ సరవుతుంది; చెయ్యకపోతే నమాజ్ తిరిగి మొదటి నుండి చెయ్యవలసి వస్తుంది. మరపు వల్ల కాక కావాలని ఏదయినా ఫర్జ్ లేక వాజిబ్ వదిలేస్తే నమాజ్ తిరిగి చెయ్యవలసి ఉంటుంది. సహూ సజ్దా వల్ల ప్రయోజనం లేదు.

రెండు రకాతుల నమాజ్ అయినా లేక మూడు, నాలుగు రకాతుల నమాజ్ అయినా సహూ సజ్దా చెయ్యడం అవసరమయితే చివరి కఅదాలో అత్తహియ్యాత్ పఠించిన తరువాత కుడి వైపునకు మరలి సలామ్ చెప్పి రెండు సజ్దాలు మామూలుగా చెయ్యాలి. ఆ తరువాత అత్తహియ్యాత్, దరూదె ఇబ్రాహీమి, దుఆ పఠించి సలామ్ పలికి నమాజ్ మామూలుగా ముగించాలి.

11. జనాజా నమాజ్

1. ఒక ముస్లిమ్ మరణించినప్పుడు మృత కళేబరానికి స్నానం చేయించడం జరుగుతుంది. ఈ స్నానంలో తొలుత వుజూలో శుభ్రపరిచే అవయవాలను ఆ తరువాత మొత్తం శరీరాన్ని శుభ్రపరచడం జరుగుతుంది. ఆ తరువాత మూడు బట్టల్లో (కఫన్‌లో) దాన్ని చుట్టి (స్త్రీలకు 5 బట్టలు) షహీదులకు (అమరగతులకు), అన్యాయంగా చంపబడిన నిరపరాధులకు, ప్రమాదాలలో చనిపోయిన వారికి వీలునుబట్టి గుసుల్, కఫన్‌లు లేకుండానే వారి వంటిపై వున్న బట్టల్లోనే ఖననం చెయ్యడం జరుగుతుంది.

గమనిక : స్త్రీల మృత దేహాన్ని స్త్రీలే గుసుల్, కఫన్ చేయించాలి.

గుసుల్, కఫన్ ముగిసిన తరువాత మృతదేహాన్ని జనాజా (శవపేటిక) లో పెట్టి ఆరుబయట వుంచి జనాజా నమాజ్ చేస్తారు. ఆ తరువాత జనాజాను సమాధి వరకు భుజాలపై మోసుకు వెళ్ళడం జరుగుతుంది. జనాజా నమాజ్ ఫర్జెకిఫాయాగా పరిగణించబడుతుంది. అంటే దీన్ని ఆచరించకపోతే ఆ ప్రాంతం ప్రజలందరిపై ఆ విధి నిర్వర్తించని బాధ్యత తారసిల్లుతుంది. అయితే ఆ ప్రాంతంలో ఏ కొందరు ఆచరించినా ఆ బాధ్యత అందరిపై నుండి తొలిగి పోతుంది. జనాజా నమాజ్ ప్రకటన "సలాతుల్ జనాజా" అని చెయ్యబడు తుంది. దీనికి అజాన్, ఇకామత్ ఉండవు. ఇందులో 3 అధిక తక్బీరు లుంటాయి. రుకూ, సజ్దాలు ఉండవు.

2. జనాజా నమాజ్ కొరకు శవపేటిక (డోలా)ను తల ఉత్తరం వైపు, కాళ్ళు దక్షిణం వైపు ఉండేలా ఉంచాలి. శవపేటికకు ఎదురుగా ఖిబ్లాకు అభిముఖంగా నిలబడాలి. 3. జనాజా నమాజ్ చేయిస్తున్నవారు (ఇమామ్ అయినవారు) మృతుని ఛాతికి ఎదురుగా నిలబడాలి. 4. జనాజా నమాజ్‌లో వరుసలు బేసి సంఖ్యలో ఉండాలి. కొద్దిమంది ఉంటే ఒక వరుస చాలు. ఎక్కువమంది ఉంటే మూడు, ఐదు, ఏడు, లేక చాలా వరుసలు బేసి సంఖ్యలో ఉండవచ్చు. 5. జనాజా నమాజ్ ప్రారంభించేటప్పుడు అత్యంత కరుణామయుడయిన దైవం ఈ మృతుని క్షమించడానికి జనాజా నమాజ్ చేస్తున్నామని నియ్యత్ (సంకల్పం) చేసుకోవాలి. ఇమామ్, ఆయన వెనుక నమాజు చేసేవారు కూడా ఇదేవిధంగా సంకల్పం చేసుకోవాలి. 6. ఇమామ్ తక్బీర్లు, సలామ్ బిగ్గరగా చెబుతాడు. ముక్తదీలు మెల్లగా చెప్పాలి. అయితే

మిగతా దుఆలు అందరూ మెల్లిగానే పఠించాలి. 7. జనాజా నమాజ్‌లో నాలుగు తక్బీర్లు పలకాలి. మొదటి తక్బీరులో చేతులు చెవుల వరకు ఎత్తి తరువాత కట్టుకోవాలి. ఈ దుఆ పఠించాలి.

سُبْحٰنَكَ اللّٰهُمَّ وَبِحَمْدِكَ وَتَبَارَكَ اسْمُكَ وَتَعَالٰى جَدُّكَ وَجَلَّ ثَنَاؤُكَ وَلَآ اِلٰهَ غَيْرُكَ ـ

"సుబ్‌హానకల్లాహుమ్మ వబిహమ్దిక వతబారకస్‌ముక వతఆలా జద్దుక వజల్ల సనాఉక వలాఇలాహ గైరుక."

"దేవా, నీవు పవిత్రుడవు! నీకే సకల స్తోత్రాలు. నీ నామం శుభప్రద మైనది. నీ ఘనత ఉన్నతమైనది. నీ స్తోత్రం మహోత్కృష్టమైనది. నీవు తప్ప వేరే ఆరాధ్యుడు లేడు." ఆ తరువాత రెండవ తక్బీర్‌లో చేతులుకాని, తలకాని ఎత్తనవసరం లేదు. రెండవ తక్బీర్ తరువాత దరూద్ షరీఫ్ చదవాలి.

اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰٓى اٰلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلٰٓى اِبْرَاهِيْمَ وَعَلٰٓى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ ـ اَللّٰهُمَّ بَارِكْ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰٓى اٰلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلٰٓى اِبْرَاهِيْمَ وَعَلٰٓى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ ـ

"అల్లాహుమ్మ సల్లిఅలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లయిత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్."

"దేవా! ఏ విధంగానయితే నీవు ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం)ను, ఆయన అనుచరుల్ని కరుణించావో అలాగే ముహమ్మద్ (స)ను ఆయన అనుచరుల్ని కరుణించు. నిస్సందేహంగా నీవు మహత్తర గుణసంపత్తి ఘనత గలవాడవు. దేవా! ఎలాగయితే నీవు ఇబ్రాహీమ్ (అలైహి)కు, ఆయన అనుచరులకు శుభాలను ప్రసాదించావో అలాగే ముహమ్మద్ (స)కు ఆయన అనుచరులకు శుభాలను అనుగ్రహించు. నిస్సందేహంగా నీవు మహత్తరమైన గుణసంపత్తి, ఘనత గలవాడవు."

ఇప్పుడు చేతులు ఎత్తకుండా మూడవ తక్బీర్ అనాలి. మృతునికోసం మస్‌నూన్ దుఆ చేయాలి. తర్వాత నాల్గవ తక్బీర్ పలికి ఇరువైపుల సలామ్ పఠించాలి.

8. ఒకవేళ చనిపోయినవారు ప్రాజ్ఞులయిన పురుషుడు లేక స్త్రీ అయితే మూడవ తక్బీర్ తర్వాత ఈ దుఆ పఠించాలి:

اَللّٰهُمَّ اغْفِرْ لِحَيِّنَا وَمَيِّتِنَا وَشَاهِدِنَا وَغَائِبِنَا وَصَغِيْرِنَا وَكَبِيْرِنَا وَ ذَكَرِنَا وَ اُنْثَانَا، اَللّٰهُمَّ مَنْ اَحْيَيْتَهٗ مِنَّا فَاَحْيِهٖ عَلَى الْاِسْلَامِ وَمَنْ تَوَفَّيْتَهٗ مِنَّا فَتَوَفَّهٗ عَلَى الْاِيْمَانِ۔

"అల్లాహుమ్మగ్ఫిర్ లిహయ్యినా వ మయ్యితినా వ షాహిదినా వ గాయిబినా వ సగీరినా వ కబీరినా వ జకరినా వ ఉన్సానా, అల్లాహుమ్మ మన్ అహ్యైతహూ మిన్నా ఫఅహ్యిహి అలల్ ఇస్లామ్, వమన్ తవఫ్ఫయ్‌తహూ మిన్నా ఫతవఫ్ఫహూ అలల్ ఈమాన్."

"ఓ దేవా! మమ్మల్ని, మాలో జీవించి ఉన్నవారిని, మరణించిన వారిని, ఇక్కడ ఉన్నవారిని, ఇక్కడ లేనివారిని, చిన్నవారిని, పెద్దవారిని, పురుషులను, స్త్రీలను క్షమించు. దేవా! మాలో ఎవరిని జీవించనిస్తావో వారిని ఇస్లామ్ కొరకు జీవించేలా చెయ్యి. ఎవరికి మృత్యువునిస్తావో వారిని ఈమాన్ (విశ్వాసం)గల వారిగా మృత్యువునివ్వు."

ఒకవేళ మరణించినవాడు ప్రాజ్ఞతకు చేరని బాలుడయితే ఈ దుఆ పఠించాలి :

اَللّٰهُمَّ اجْعَلْهُ لَنَا فَرَطًا وَّاجْعَلْهُ لَنَا اَجْرًا وَّذُخْرًا وَّاجْعَلْهُ لَنَا شَافِعًا وَّمُشَفَّعًا

"అల్లాహుమ్మజ్అల్‌హు లనా ఫరతన్ వ్వజ్అల్‌హు లనా అజ్‌రన్వ్వ జుఖ్‌రన్ వ్వజ్అల్‌హు లనా షాఫిఅన్ వ్వముష్షఫ్ఫఅ."

"ఓ దేవా! ఈ బాలుని మా విముక్తికి కారణభూతునిగా జేయి. ఇతన్ని మాకు శుభప్రదంగాను, అంతిమ దిన సంపత్తిగాను చేయి. ఇతన్ని స్వీకరించబడే సిఫారసుగా చేయి."

ఒకవేళ బాలిక అయితే ఈ దుఆ పఠించాలి. ఈ దుఆ భావార్థం కూడ పిల్లవానికి పఠించే దుఆ లాంటిదే అని గ్రహించాలి.

اَللّٰهُمَّ اجْعَلْهَا لَنَا فَرَطًا وَّاجْعَلْهَا لَنَا اَجْرًا وَّذُخْرًا وَّاجْعَلْهَا لَنَا شَافِعَةً وَّمُشَفَّعَةً

"అల్లాహుమ్మజ్ అల్‌హాలనా ఫరతన్ వజ్అల్‌హా లనా అజ్‌రన్ వ్వజుఖ్‌రన్ వ్వజ్అల్‌హా లనా షాఫిఅతన్ వ్వ ముషఫ్ఫఅతన్"

"ఓ దేవా! ఈ బాలికను మా విముక్తికి కారణంగా చేయి. ఈమెను మాకు శుభప్రదంగానూ, అంతిమదిన సంపత్తిగానూ చేయి. ఈమెను స్వీకరింపబడే సిఫారసుగా చేయి."

9. ఖనన క్రియల్లో పాల్గొంటే దానివల్ల కలుగబోయే పుణ్యఫలాన్ని గురించి ఆలోచిస్తూ ఉండాలి. ఎలాగైతే ఈనాడు ఒకరిని సమాధి చేయబోతున్నామో ఖచ్చితంగా అలాగే ఒకనాడు ఇతరులు మమ్మల్ని తీసుకెళ్తారనే యోచన రావాలి. దీనివలన కొంత సమయమైనా అంతిమదిన భావనలో, చేసిన అపరాధాలకు పశ్చాత్తాపంతో క్రుంగిపోయి సత్కార్యానికి నోచుకుంటారు. ప్రాపంచిక విషయాల నుండి చిక్కు సమస్యల జంఝాటం నుండి రక్షించబడతారు.

12. ఈద్ (పండుగ) నమాజులు

1. ముస్లిముల కొరకు సంవత్సరానికి రెండు పండుగలున్నాయి. వీటి ధార్మిక స్థితి నిర్ధారితంగా తెలిసిందే. రెంటిలోనూ రెండేసి రకాతుల నమాజ్ ఆ తరువాత ఖుత్బా ప్రసంగం జరుగుతుంది. ఈ పండుగలనే ఈదైన్ అని అంటారు. అంటే మాటిమాటికి వచ్చే తిరునాళ్ళు (సంతోష దినాలు) అని అర్థం. మొదటి పండుగకు ఈదుల్ ఫిత్ర్ అని పేరు. ఇది రమజాన్ నెల మొత్తం (29 లేక 30 రోజులు) ఉపవాస వ్రతం పాటించిన తరువాత షవ్వాల్ నెల మొదటి తేదీకి వస్తుంది. రెండవ పండుగ పేరు ఈదుల్ అజ్హా. దీనిని జిల్‌హజ్జా మాసం 10వ తారీఖున జరుపుకుంటారు. హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) దైవాజ్ఞ ప్రకారం తన తనయుడు హజ్రత్ ఇస్మాయీల్ (అస్సలాం)ను సంతోషంగా త్యాగం చెయ్యడానికి అంగీకరించారు. ఆ సందర్భానికి జ్ఞాపకార్థంగా ఈ పండుగ జరుపుకుంటారు. ఈ దైవాజ్ఞ కేవలం హజ్రత్ ఇబ్రాహీం విశ్వాస పరీక్షకుగాను వచ్చింది మాత్రమే.

2. **(అ) ఈదుల్ ఫిత్ర్**: రమజాన్ నెలలో పూర్తి నెల ఉపవాస వ్రతాలు పాటించడం ముస్లిములందరికీ విధిగా నిర్ణయించబడింది. రోజా అంటే సూర్యోదయానికి సుమారు గంటన్నర పూర్వం మొదలుకుని సూర్యాస్తమయం వరకు అన్న పానీయాలు ఇంకా వారించబడిన ఇతర చర్యలకు దూరంగా

ఉండటాన్ని అంటారు. రోజా వ్రతాలు పూర్తయిన తరువాత షవ్వాల్ మొదటి తేదీన ఈదుల్ ఫిత్ర్ జరుపుకుంటారు. ఆ రోజు ఆనందాతిశయంతో దేవుని గొప్పతనాన్ని, స్తోత్రగానాన్ని చాటడం జరుగుతుంది.

اَللّٰهُ اَكْبَرُ اَللّٰهُ اَكْبَرُ لَآ اِلٰهَ اِلَّا اللّٰهُ
وَاللّٰهُ اَكْبَرُ اَللّٰهُ اَكْبَرُ وَلِلّٰهِ الْحَمْدُ

అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ వ లిల్లా హిల్ హమ్ద్.

అల్లాహ్ గొప్పవాడు, అల్లాహ్ గొప్పవాడు. అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యుడూ లేడు అల్లాహే గొప్పవాడు అల్లాహే గొప్పవాడు. అల్లాహ్‌కే సకల స్తోత్రాలు.

(అ) ఆ రోజు పిన్నలు, పెద్దలు, ఆడ, మగ అందరూ శుభ్రంగా స్నానం చేసి మంచి బట్టలు ధరించి, పరిమళ ద్రవ్యాలు ఉపయోగించుకుని పైనుదాహరించిన తక్బీర్ పఠిస్తూ సామూహికంగానే ఈద్‌గాహ్‌కో లేక మస్జిద్‌కో వెళతారు. నిర్ణీత సమయానికి అజాన్, ఇకామత్ లేకుండా ఇమామ్ ఈదుల్ ఫిత్ర్ రెండు రకాతుల వాజిబ్ నమాజ్ చేయిస్తాడు.

నియ్యత్ ఇది: నేను ఈదుల్ ఫిత్ర్ రెండు రకాతుల వాజిబ్ నమాజ్ ఈ ఇమామ్ అనుసరణలో కాబా గృహం వైపునకు అభిముఖమయి చేసే సంకల్పం చేస్తున్నాను - దేవుడే గొప్పవాడు.

(ఇ) నియ్యత్ తరువాత ఇమామ్ మామూలుగా చేతులెత్తి అల్లాహు అక్బర్ అంటూ చేతులు కట్టుకుంటాడు. ముక్తదీలు కూడా మెల్లిగా అల్లాహు అక్బర్ పలికి చేతులు కట్టుకుంటారు. ఉభయులూ సనా మెల్లిగా పఠిస్తారు. అప్పుడు ఇమామ్ బిగ్గరగాను ముక్తదీలు మెల్లిగాను అల్లాహు అక్బర్ అంటూ చేతులు పైకెత్తి కిందికి వదిలేస్తారు. రెండవసారి కూడ ఇలాగే చేస్తారు. మూడవసారి

అల్లాహు అక్బర్ అన్న తరువాత చేతులు కట్టుకుంటారు. ఇమామ్ రెండు రకాతుల నమాజ్ చేయిస్తాడు. రెండవ రకాత్‌లో మాత్రం రుకూ చేసేముందు అల్లాహు అక్బర్ అంటూ చేతులు చెవుల వరకు ఎత్తి కిందికి వదిలేస్తారు, ఇలా 3 సార్లు చేస్తారు. నాల్గవసారి చేతులెత్తకుండా అల్లాహు అక్బర్ అంటూ రుకూ చేస్తారు. ఆ తరువాత మామూలుగానే నమాజ్ పూర్తి చేస్తారు. సలామ్ పలికిన తరువాత దుఆ చెయ్యకుండానే ఇమామ్ మింబర్ (వేదిక) ఎక్కి ఖుత్బా ప్రసంగం చేస్తారు. జుమా మాదిరిగానే రెండు ఖుత్బాలు ముగించి ఇమామ్ మింబర్ దిగి క్రింద కూర్చుని దుఆ చేస్తాడు. ఈ విధంగా ఈద్ నమాజ్ ముగిసిపోతుంది.

ఈదుల్ ఫిత్ర్ నమాజ్‌కు వెళ్ళేముందు ఫిత్రా దానం చెల్లించి పోవడం ముఖ్యం. ఒక్కొక్క వ్యక్తికి దాదాపు ఒక కిలో 750 గ్రాముల గోధుమలు లేక దానికి సమానమయిన ధర ఫిత్రాగా చెల్లించవలసి ఉంటుంది.

2. (అ) ఈదుల్ అజ్‌హా నమాజ్ మరియు ఖుత్బాలు కూడా ఈదుల్ ఫిత్ర్ మాదిరిగానే నెరవేర్చడం జరుగుతుంది. ఈదుల్ అజ్‌హా నమాజ్ తరువాత కలిగినవారు కూర్బానీ చెయ్యడం విధి. దాని మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒకటి తన కుటుంబం కొరకు, మరొకటి బంధుమిత్రుల కొరకు, ఇంకొకటి బీదసాదలకు పంచి పెట్టడం ఉత్తమ పద్ధతి.

13. మహిళల నమాజ్ విధానం

స్త్రీలు కూడా పురుషుల మాదిరిగానే నమాజ్ చెయ్యాలి. అయితే కొన్ని అంశాల వ్యత్యాసం మాత్రం ఉంది.

1. స్త్రీలు నమాజ్‌కు పూర్వం ముఖం, రెండు చేతులు ముంజేతుల వరకు, రెండు పాదాలు తప్ప శరీరం మొత్తాన్ని బురకాతోనో, దుప్పటితోనో లేక దుస్తులతోనో పూర్తిగా కప్పుకోవాలి.

2. తొలి తక్బీర్ చెప్పేటప్పుడు చేతులు దుప్పటి లోపలి నుంచే భుజాల వరకు ఎత్తాలి.

3. చేతులు రొమ్ముపై కట్టుకోవాలి. ఎడమ ముంజేతిపై కుడి ముంజెయ్యి ఉండేట్లు కట్టుకోవాలి.

4. రుకూలో స్త్రీలు తమ మునివ్రేళ్ళు మోకాళ్ళకు తాకేంత వంగినా చాలును. వ్రేళ్ళన్నీ ఒక్కటిగా చేర్చి మోచేతులు ప్రక్కలకు అంటిపెట్టుకుని, చీల మండలాలు ఒకదానికొకటి అంటిపెట్టుకుని ఉండాలి.

5. సజ్దాలో పాదాలు నిలువుగాకాక కుడి ప్రక్కకు అడ్డంగా ఉంచాలి. చేతులు ప్రక్కలకు, కడుపు తొడలకు కలిసిపోయేలా ఉంచాలి.

6. కఅదాలో రెండు పాదాలు కుడి ప్రక్కకు అడ్డంగా పెట్టి ఎడమ ప్రక్కకు ఒరిగి కూర్చోవాలి.

7. నిత్యం సూరాలు పఠించేటప్పుడు మెల్లిగా పఠించాలి. బిగ్గరగా కూడదు. **గమనిక:** 1. ఋతుస్రావం జరిగేటప్పుడు, బాలింతగా ఉన్నప్పుడు స్త్రీలు ఎలాంటి నమాజ్ కూడా చెయ్యరాదు. ఎలాంటి రోజాలూ పాటించరాదు. 2. ఆ రోజుల నమాజ్‌లు కజా చెయ్యనవసరం లేదు. అవి పూర్తిగా మాఫీ చెయ్యబడ్డాయి. 3. అయితే ఆ కాలంలో రమజాన్ నెల వచ్చి రోజాలు తప్పిపొయ్యి ఉంటే అవి తరువాతి దినాల్లో కజాగా పూర్తి చెయ్యవలసి ఉంటుంది.

కొన్ని సూరాలు, వాటి భావార్థం దిగువన ఇస్తున్నాము. ఫాతిహా సూరా 'నమాజ్' భాగంలో ఇవ్వడం జరిగింది.

1. అల్ ఫీల్

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

اَلَمۡ تَرَ كَيۡفَ فَعَلَ رَبُّكَ بِاَصۡحٰبِ الۡفِيۡلِ ۝١

అలమ్‌తర కైఫ ఫఅల రబ్బుక
బి అస్‌హాబిల్ ఫీల్

నీవు చూడలేదా, నీ ప్రభువు ఏనుగులవాళ్ళతో ఎలా వ్యవహరించాడో!

اَلَمۡ يَجۡعَلۡ كَيۡدَهُمۡ فِىۡ تَضۡلِيۡلٍ ۝٢

అలమ్‌యజ్‌అల్ కైదహుమ్ ఫీ తజ్‌లీల్

ఆయన వారి పన్నాగాన్ని వమ్ముచేయలేదా?

وَّاَرۡسَلَ عَلَيۡهِمۡ طَيۡرًا اَبَابِيۡلَ ۝٣

వఅర్సల అలైహిమ్ తైరన్ అబాబీల్

వారి మీదికి పిట్టల దండులనేకం పంపాడు.

تَرۡمِيۡهِمۡ بِحِجَارَةٍ مِّنۡ سِجِّيۡلٍ ۝٤

తర్మీహిమ్ బిహిజారతి మ్మిన్ సిజ్జీల్

అవి వారిపైకి కాలిన మట్టి కంకరను విసిరాయి

فَجَعَلَهُمۡ كَعَصۡفٍ مَّاۡكُوۡلٍ ۝٥

ఫజఅలహుమ్ కఅస్ఫి మ్మాకూల్

పిదప వారి స్థితి పశువులు తిన్న గడ్డిపొట్టులా చేసివేశాడు.

2. కురైష్

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

لِاِيۡلٰفِ قُرَيۡشٍ ۝١

లి ఈలాఫి ఖురైష్

ఖురైష్ అలావాటు పడినారు-

ఈలాఫి హిమ్
రిహ్‌లత షితాయి వస్సైఫ్ اِلٰفِهِمْ رِحْلَةَ الشِّتَآءِ وَالصَّيْفِ ۝٢
(అంటే) చలికాలం ఎండాకాలాల ప్రయాణాలకు అలవాటుపడటం.

ఫల్ యా'బుదూ రబ్బ హాజల్ బైత్ فَلْيَعْبُدُوْا رَبَّ هٰذَا الْبَيْتِ ۝٣
కనుక వారు ఈ ఆలయ ప్రభువును ఆరాధించాలి.

అల్లజీ అత్ అమహుమ్ మిన్ الَّذِيْٓ اَطْعَمَهُمْ مِّنْ
జూయింవ్వ ఆమనహుమ్ మిన్ ఖౌఫ్. جُوْعٍ ۙ وَّاٰمَنَهُمْ مِّنْ خَوْفٍ ۝٤

ఆయన వారిని ఆకలి నుండి కాపాడి అన్నం పెట్టాడు, భయం నుండి కాపాడి నెమ్మదినిచ్చాడు.

3. అల్ మాఊన్

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అపార కృపాశీలుడు పరమకరుణామయుడు అల్లాహ్ పేరుతో

అరయ్ తల్లజీ యుకజ్జిబు బిద్దీన్ اَرَءَيْتَ الَّذِيْ يُكَذِّبُ بِالدِّيْنِ ۝١
నీవు చూశావా ఆ వ్యక్తిని- పరలోక పుణ్యఫలాన్నీ, శిక్షనూ కాదనేవాడిని?

ఫ జాలిక ల్లజీ యదు'ఉల్ యతీమ్ فَذٰلِكَ الَّذِيْ يَدُعُّ الْيَتِيْمَ ۝٢
అతడే అనాథను కసరి, గెంటివేసేవాడు,

వ లా యహుజ్జు
అలా తఆమిల్ మిస్కీన్ وَلَا يَحُضُّ عَلٰى طَعَامِ الْمِسْكِيْنِ ۝٣

నిరుపేదకు చెందిన అన్నం పెట్టేందుకు పురికొలపని వాడు.

ఫవైలుల్లిల్ ముసల్లీన్ فَوَيْلٌ لِّلْمُصَلِّينَ ④

నమాజ్ చేసే ఈ రకం జనులకు ఇక వినాశం తప్పదు

అల్లజీన హుమ్ అన్ సలాతిహిమ్ సాహూన్ الَّذِينَ هُمْ عَنْ صَلَاتِهِمْ سَاهُونَ ⑤

వీరు తమ నమాజ్ పట్ల ఏమరుపాటుకు లోనయి ఉంటారు;

అల్లజీన హుమ్ యురా ఊన్ الَّذِينَ هُمْ يُرَاءُونَ ⑥

ప్రదర్శనా బుద్ధితో వ్యవహరిస్తారు,

వ యమ్నఊనల్ మాఊన్ وَيَمْنَعُونَ الْمَاعُونَ ⑦

సాధారణ వినియోగ సామగ్రి కూడా (జనులకు) ఇవ్వకుండా తప్పుకుంటారు.

4. అల్ కౌసర్

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

ఇన్నా అ'తయినా కల్‌కౌసర్ إِنَّا أَعْطَيْنَاكَ الْكَوْثَرَ ①

(ప్రవక్తా) మేము నీకు కౌసర్‌ని ప్రసాదించాము.

ఫసల్లి లిరబ్బిక వన్‌హర్ فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ ②

ఇక నీవు నీ ప్రభువు కొరకే నమాజ్ ఆచరించు, కుర్బానీ సమర్పించు.

ఇన్నషా' నియక హువల్ అబ్‌తర్ إِنَّ شَانِئَكَ هُوَ الْأَبْتَرُ ③

నీ శత్రువే వేరు తెగినవాడు.

5. అల్ కాఫిరూన్

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ
బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్
అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

قُلۡ یٰۤاَیُّهَا الۡکٰفِرُوۡنَ ۙ﴿۱﴾
ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్
(ఓ ప్రవక్తా) చెప్పి వెయ్యండి, "తిరస్కారులారా!

لَاۤ اَعۡبُدُ مَا تَعۡبُدُوۡنَ ۙ﴿۲﴾
లా ఆ'బుదు మా తా'బుదూన్
"మీరు పూజించే వాటిని నేను ఆరాధించను

وَلَاۤ اَنۡتُمۡ عٰبِدُوۡنَ مَاۤ اَعۡبُدُ ۚ﴿۳﴾
వలా అన్‌తుమ్ ఆబిదూన మా ఆ'బుద్
నేను ఎవరిని ఆరాధిస్తానో ఆయన్ని మీరూ ఆరాధించబోరు.

وَلَاۤ اَنَا عَابِدٌ مَّا عَبَدۡتُّمۡ ۙ﴿۴﴾
వలా అన ఆబిదున్‌మ్మాఅ అబద్‌తుమ్
మీరు ఆరాధించిన వాటిని నేను ఆరాధించేవాణ్ణి కాను.

وَلَاۤ اَنۡتُمۡ عٰبِدُوۡنَ مَاۤ اَعۡبُدُ ؕ﴿۵﴾
వలా అన్తుమ్ ఆబిదూన మా ఆ'బుద్
నేను ఎవరిని ఆరాధిస్తున్నానో ఆయన్ని మీరూ ఆరాధించబోవటం లేదు.

لَکُمۡ دِیۡنُکُمۡ وَلِیَ دِیۡنِ ٪﴿۶﴾
లకుమ్ దీనుకుమ్ వ లియ దీన్
మీకు మీ ధర్మం, నాకు నా ధర్మం."

6. అన్ నస్ర్

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ
బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్
అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

ఇజా జా అ నస్రుల్లాహి వల్‌ఫత్‌హ్ إِذَا جَآءَ نَصْرُ اللّٰهِ وَالْفَتْحُ ۝١

అల్లాహ్ సహాయం అందినప్పుడు విజయం ప్రాప్తమవగా,

వ రఅయ్ తన్నాస యద్ ఖులూన ఫీ దీనిల్లాహి అఫ్‌వాజా وَرَاَيْتَ النَّاسَ يَدْخُلُوْنَ فِيْ دِيْنِ اللّٰهِ اَفْوَاجًا ۝٢

(ప్రవక్తా) ప్రజలు మహా సమూహాల రూపంలో దైవ ధర్మంలోకి ప్రవేశిస్తూ ఉండటం నీవు చూస్తావు.

ఫసబ్బిహ్ బి హమ్దిరబ్బిక వస్తగ్ ఫిర్‌హు ఇన్నహూ కానతవ్వాబా فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَاسْتَغْفِرْهُ ۚ اِنَّهٗ كَانَ تَوَّابًا ۝٣

అప్పుడు నీవు నీ ప్రభువు స్తోత్రంతో పాటు ఆయన పరిశుద్ధతను కొనియాడు. ఆయన క్షమాభిక్షను అర్థించు; నిస్సందేహంగా ఆయన పశ్చాత్తాపంతో మరల డాన్ని ఎంతో ఇష్టంగా స్వీకరించేవాడు.

7. అల్ లహబ్

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

తబ్బత్ యదా అబీ లహబిఁ వ్వ తబ్బ్ تَبَّتْ يَدَآ اَبِيْ لَهَبٍ وَّتَبَّ ۝١

విరిగి పొయ్యాయి అబూలహబ్ చేతులు, నిష్ఫలుడయ్యాడతను

మా అగ్‌నా అన్‌హు మాలుహు వమా కసబ్ مَآ اَغْنٰى عَنْهُ مَالُهٗ وَمَا كَسَبَ ۝٢

అతని ధనం అతను సంపాదించినది ఏదీ అతనికి ఉపయోగపడలేదు

సయస్‌లా నారన్ జాత లహబ్ سَيَصْلٰى نَارًا ذَاتَ لَهَبٍ ۚ ﴿٣﴾

అతను తప్పక జ్వాలామయమయిన అగ్నిలో పడవెయ్యబడతాడు.

వమ్‌రా'తుహ్; وَّامْرَاَتُهٗ ؕ حَمَّالَةَ الْحَطَبِ ۚ ﴿٤﴾
హమ్మాలతల్ హతబ్

(అతనితోపాటు) అతని పెళ్ళాం కూడా- అటూ ఇటూ చిచ్చుపెట్టేది;

ఫీ జీదిహా హబ్‌లున్ మ్మిమ్మసద్ فِىْ جِيْدِهَا حَبْلٌ مِّنْ مَّسَدٍ ۚ ﴿٥﴾

దాని మెడలో నారతో పేనిన త్రాడు ఉంటుంది.

8. అల్ ఇఖ్లాస్

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

ఖుల్‌హు వల్లాహు అహద్ قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ۚ ﴿١﴾

చెప్పు ఆయన అల్లాహ్- ఒక్కడే ఒక్కడు.

అల్లాహుస్సమద్ اَللّٰهُ الصَّمَدُ ۚ ﴿٢﴾

అల్లాహ్ అందరి పట్ల నిరపేక్షాపరుడు, అందరూ ఆయన సమక్షంలో అగత్యపరులే.

లమ్ యలిద్ వలమ్ యూలద్ لَمْ يَلِدْ ۙ وَلَمْ يُوْلَدْ ۙ ﴿٣﴾

ఆయనకూ సంతానం లేదు, మరి ఆయనా ఎవరికీ సంతానం కాదు.

వలమ్ యకున్ లహు
కుఫు అన్ అహద్ وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا اَحَدٌ ۚ ﴿٤﴾

మరే ఒక్కరూ ఆయనకు సహవర్తికాడు.

9. అల్ ఫలక్

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్
అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

قُلۡ اَعُوۡذُ بِرَبِّ الۡفَلَقِۙ ۝١
కుల్ అఊజు బిరబ్బిల్ ఫలఖ్
పలుకు, నేను శరణు కోరుతున్నాను ప్రభాతోదయ ప్రభువును-

مِنۡ شَرِّ مَا خَلَقَۙ ۝٢
మిన్ షర్రి మా ఖలఖ్
ఆయన పుట్టించిన ప్రతి వస్తువులోని చెడు నుండి

وَ مِنۡ شَرِّ غَاسِقٍ اِذَا وَقَبَۙ ۝٣
వ మిన్ షర్రి గాసిఖిన్ ఇజా వఖబ్
రాత్రిపూట అలుముకునే చీకటిలోని చెడు నుండి

وَمِنۡ شَرِّ النَّفّٰثٰتِ فِى الۡعُقَدِۙ ۝٤
వ మిన్ షర్రిన్ నఫ్ఫాసాతి ఫిల్ ఉఖద్
ముడులలో ఊదే వారి చెడు నుండి

وَمِنۡ شَرِّ حَاسِدٍ اِذَا حَسَدَ ۝٥
వమిన్ షర్రి హాసిదిన్ ఇజా హసద్
ఈర్ష్యగొనే వాడి ఈర్ష్యగొనేటప్పటి చెడు నుండి కాపాడమని.

10. అన్ నాస్

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్
అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

قُلۡ اَعُوۡذُ بِرَبِّ النَّاسِۙ ۝١
ఖుల్ అవుజు బి రబ్బిన్నాస్
పలుకు, నేను శరణు వేడుతున్నాను, మానవుల ప్రభువును,

مَلِكِ النَّاسِ ۙ﴿۲﴾

మలికిన్నాస్

మానవుల విరాట్టును,

اِلٰهِ النَّاسِ ۙ﴿۳﴾

ఇలా హిన్నాస్

మానవుల నిజ ఆరాధ్యుడిని-

مِنْ شَرِّ الْوَسْوَاسِ ڏ الْخَنَّاسِ ۙ﴿۴﴾

మిన్ షర్రిల్ వస్వాసిల్ ఖన్నాస్

మాటిమాటికీ మరలివచ్చి కుశంకలురేపే వాని చెడు నుండి

الَّذِیْ یُوَسْوِسُ فِیْ صُدُوْرِ النَّاسِ ۙ﴿۵﴾

అల్లజీ యువస్

విసు ఫీసుదూరిన్నాస్

వాడు జనుల హృదయాలలో కుశంకలు రేపుతూ ఉంటాడు.

مِنَ الْجِنَّةِ وَالنَّاسِ ﴿۶﴾

మినల్ జిన్నతి వన్నాస్

వాడు జిన్నులలోని వాడు కావచ్చు, మానవులలోని వాడూ కావచ్చు.